


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అతి కొద్ది కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చూరగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి : 04 సంచిక : 512 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమాం 04- మార్చి, 2025 పేజీలు : 16 వెల రూ.6/

# ఏపీ ప్రభుత్వంపై
# సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు



న్యూఢిల్లీ, మార్చి 03: కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా బేసిన్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధిక నీటిని తీసుకుంటోందని ఆయన విమర్శించారు. నీటి తరలింపును అడ్డుకోవాలని తాము కేంద్రాన్ని కోరామని స్పష్టం చేశారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ.ఆర్. పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పలువురు తెలంగాణ ఎంపీలతోపాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నదీ జలాల కేటాయింపు, వినియోగంపై సుదీర్ఘంగా చర్చించారు.



## రేవంత్ చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలే

**- హరీశ్ రావు ధ్వజం**

హైదరాబాద్ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు మాట్లాడారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ధ్వజమెత్తారు. . తమ హయాంలో ఎస్ఎల్‌బీసీ కోసం రూ.3 వేల కోట్లకుపైగా ఖర్చు చేసి 11 కిలోమీటర్లు తవ్వినట్లు చెప్పారు. ఈ విషయంపై ఎక్కడికైనా చర్చకు రమ్మంటే వస్తానన్నారు. తాను చెప్పింది తప్పు అని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు. హైదరాబాద్ లో నేడు మీడియాతో మాట్లాడుతూ, తాను ఎంజాయ్ చేయడానికి దుబాయ్ వెళ్లానని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారని, అయితే తన మిత్రుడి కూతురు పెళ్లి వేడుకకు వెళ్లానని చెప్పారు..



## రంగంలోకి మీనాక్షి నటరాజన్

హైదరాబాద్, మార్చి 03: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ కార్యచరణ చేపట్టారు. అందులోభాగంగా పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా వరుస సమీక్షాలను ఆమె నిర్వహిస్తున్నారు.



## కేంద్ర నిధులు అడ్డుకుంటున్న కిషన్ రెడ్డి మంత్రి పొన్నం

**-బిఆర్ఎస్ బినామీగా మారిన కేంద్ర మంత్రి**

**-రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్ రూరల్ కేంద్రం నుంచి నిధులు తేవడం లో కిసాన్ రెడ్డి కి ప్రణాళిక లేదని, కేంద్రం హామీలు ఇచ్చిన నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా, కిషన్ రెడ్డి వల్లే రాష్ట్రానికి నిధులు రావడం లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు.

## సీఎం మార్పు తథ్యం.. ఎప్పటి లోగా అంటే..

హైదరాబాద్, మార్చి 03: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. సోమవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇన్‌చార్జీ మారిందంటే ఇంకా మారేది సీఎం రేవంత్ రెడ్డేనని ఆయన స్పష్టం చేశారు. లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 'మిషన్ సీఎం చేంజ్' టాస్క్‌ను మీనాక్షి నటరాజన్‌కు అప్పగించారని తెలిపారు. అయితే గతంలో తాను ఇదే విషయాన్ని స్పష్టం చేశానని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్ నుంచి డిసెంబర్‌లోపు ముఖ్యమంత్రి మార్పు తథ్యమని ఆయన జోస్యం చెప్పారు. కుంభకోణాలతోపాటు ఇతర ట్యాక్స్‌లపై కాంగ్రెస్ పార్టీలో కథలు, కథలుగా చెప్పుకొంటున్నారన్నారు.



## కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు..
# భారీగా చెల్లని ఓట్లు..

కరీంనగర్, ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో టీచర్స్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రారంభించారు. పట్టభద్రుల ఓట్ల లెక్కింపుకు 21 టేబుళ్ళు, టీచర్స్ ఓట్ల లెక్కింపుకు 14 టేబుళ్లు ఏర్పాటు చేశారు. ముందుగా బ్యాలెట్ బాక్సుల్లోని ఓట్లను కుప్పగా పోసి కట్టలు కట్టే ప్రక్రియ ప్రారంభించారు.






## నల్లగొండ, వరంగల్, ఖమ్మం టీచర్ స్థానంలో పీఆర్‌టీయూ ముందంజ

# సీఎం మార్పు తథ్యం.. ఎప్పటి లోగా అంటే..

హైదరాబాద్, మార్చి 03: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. సోమవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మారిందంటే ఇంకా మారేది సీఎం రేవంత్ రెడ్డేనని ఆయన స్పష్టం చేశారు. లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 'మిషన్ సీఎం చేంజ్' టాస్క్‌ను మీనాక్షి నటరాజన్‌కు అప్పగించారని తెలిపారు. అయితే గతంలో తాను ఇదే విషయాన్ని స్పష్టం చేశానని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్ నుంచి డిసెంబర్‌లోపు ముఖ్యమంత్రి మార్పు తథ్యమని ఆయన జోస్యం చెప్పారు. కుంభకోణాలతోపాటు ఇతర ట్యాక్స్‌లపై కాంగ్రెస్ పార్టీలో కథలు, కథలుగా చెప్పుకొంటున్నారన్నారు. అయితే కేబినెట్‌లో కలహాలు నడుస్తున్నాయని తెలిపారు.ఆడబిడ్డల ఆశీర్వాదం అంటే తెలంగాణ ఆడబిడ్డలు కాదని.. ఢిల్లీ ఆడబిడ్డ మీనాక్షి నటరాజన్ చేతిలో తన భవిష్యత్తు ఉందని రేవంత్ రెడ్డి చెప్పకనే చెప్పారంటూ ఆయన వ్యంగ్యంగా అన్నారు. సీఎం మార్పుపై గ్రౌండ్ ప్రిపేర్ చేయడానికి మీనాక్షి నటరాజన్ తెలంగాణకు వచ్చారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మార్చి కేబినెట్‌లోని ఓ నేతలకు ఆ బాధ్యతను అప్పగిస్తారని వివరించారు. మొన్నటి వరకు కన్వర్టెడ్ బీసీ అన్నారని ఆయన గుర్తు చేశారు.ఇక సీఎం రేవంత్ రెడ్డి నరం లేని నాలుక ... ఎప్పుడు ఏమైనా మాట్లాడుతాడంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారుతో పాటు కేబినెట్‌సైతం గాడి తప్పిందని విమర్శించారు. మంత్రులు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా ఉన్నారన్నారు. రాజు.. సామంత రాజు తరహాలో వ్యవహరిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. ఒక్క మంత్రి సైతం తనను లెక్క చేయడం లేదని సీఎం రేవంత్ రెడ్డే చెప్పుకున్నారని గుర్తు చేశారు. ఫిబ్రవరి 17వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లాడని... దాదాపు ఆరేడు నెలల తర్వాత పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇచ్చారని వివరించారు. ఆ తర్వాత బయటకు వచ్చి ఎవరో తన కుర్చీపై కన్నేశారని చెప్పడమంటే.. రాహుల్ గాంధీ ఎలాంటి ఇండికేషన్ ఇచ్చారో అర్థమవుతుందన్నారు. కొందరు మంత్రులు తన సీఎం కుర్చీపై కన్నేశారని.. కేబినెట్ మంత్రులు తన మాట వినడం లేదన్నారు. సీఎంను పని చేయనీయకుండా, ఆయన కుర్చీపై కన్నేసిందెవరని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు.భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు.. ఈ కుర్చీపై కన్నేశారా? అని సందేహం వ్యక్తం చేశారు. అందుకే సీఎం రేవంత్ రెడ్డికి వారు సహకరించడం లేదా? అని సందేహం వ్యక్తం చేశారు.

# రంగంలోకి మీనాక్షి నటరాజన్

హైదరాబాద్, మార్చి 03: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ కార్యచరణ చేపట్టారు. అందులోభాగంగా పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా వరుస సమీక్షాలను ఆమె నిర్వహిస్తున్నారు. ఆ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం 2.00 గంటలకు మెదక్, సాయంత్రం 5.00 గంటలకు మల్కాజ్‌గిరి పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా ఆమె అధ్యక్షతన సమీక్ష నిర్వహించనున్నారు. అలాగే బుధవారం ఉదయం 11.00 గంటలకు కరీంనగర్, మధ్యాహ్నం 2.00 గంటలకు ఆదిలాబాద్, సాయంత్రం 5.00 గంటలకు పెద్దపల్లి పార్లమెంట్ల వారీగా నియోజకవర్గాల నేతలు పార్టీ కేడర్‌తో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు.మరోవైపు.. వరుసగా ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతోన్నాయి. ఈ ఎన్నికలు పూర్తయిన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. అలాగే పార్టీ ఫిరాయింపుల కారణంగా.. ఉప ఎన్నికల వచ్చే అవకాశముంది. ఆ యా ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు ఎలా ముందుకు వెళ్లాలనే అంశాలపై చర్చించే అవకాముందని సమాచారం. అదే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకొని ప్రతిపక్షాలు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. అలాంటి వేళ.. జిల్లాల్లో నియోజకవర్గాల స్థాయిలో ఉన్న లోపాలను ఎలా సరి చేసుకోని ముందుకు వెళ్లాలనే అంశాలపై చర్చించ వచ్చు.ఇంకోవైపు.. తెలంగాణ రాష్ట్ర పార్టీ వ్యవహారాల బాధ్యురాలిగా ఇటీవల మీనాక్షి నటరాజన్ బాధ్యతలు చేపట్టారు. ఆ క్రమంలో ఆ బాధ్యతలు చేపట్టేందుకు తొలిసారిగా ఆమె హైదరాబాద్ వచ్చారు. తన వస్తున్న సందర్భంగా నగరంలో భారీ ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయవద్దని సూచించారు. అలాగే గాంధీ భవన్‌తోపాటు ఆ ప్రాంగణంలో పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఫొటోలు మాత్రమే ఉండాలని ఆదేశించారు.ఈ నేపథ్యంలో ఈ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని పార్టీ కేడర్‌కు పీసీసీ అధినేత మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. అదీకాక.. ఈ బ్యానర్లు, ఫ్లెక్సీల వల్ల పార్టీ గెలుపు అసాధ్యమని ఇటీవల జరిగిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె స్పష్టం చేశారు. ప్రజల మధ్య వెళ్లి.. వారి సమస్యలను



తెలుసుకొని.. వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని వారికి పార్టీ వ్యవహారాల బాధ్యులు మీనాక్షి నటరాజన్ దిశా నిర్దేశం చేశారు. ఇటీవల వరకు తెలంగాణ రాష్ట్రంలో పార్టీ వ్యవహారల బాధ్యురాలిగా దీపా దాస్ మున్షీ ఉన్నారు. ఆమె స్థానంలో మీనాక్షి నాటరాజన్‌ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇటీవల నియమించిన సంగతి తెలిసిందే.

# ఏపీ ప్రభుత్వంపై సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు

న్యూఢిల్లీ, మార్చి 03: కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా బేసిన్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధిక నీటిని తీసుకుంటోందని ఆయన విమర్శించారు. నీటి తరలింపును అడ్డుకోవాలని తాము కేంద్రాన్ని కోరామని స్పష్టం చేశారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ.ఆర్. పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పలువురు తెలంగాణ ఎంపీలతోపాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నదీ జలాల కేటాయింపు, వినియోగంపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే ఇటీవల జరిగిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సంఘటనను సైతం మంత్రికి వీరు సోదాహరణగా వివరించారు. అనంతరం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కార్యాలయం వెలుపల సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ చేపడుతోన్న బనకచర్లపై తమ అభ్యంతరాన్ని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు తెలియజేశామన్నారు.అయితే ఏపీ నుంచి ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌పై తమకు ఎలాంటి డీపీఆర్ రాలేదని మంత్రి వివరించారని చెప్పారని తెలిపారు. అలాగే పాలమూరు, రంగారెడ్డి, సమ్మక్క - సారక్క ప్రాజెక్టులకు.. త్వరగా నీటి కేటాయింపులు చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన వివరించారు. ఇక తమ ప్రాజెక్టులకు సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) క్లియరెన్స్ ఇంకా రాలేదని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరామని చెప్పారు.గోదావరి జలాలను అనుసంధానం చేసే అంశాన్ని కేంద్ర మంత్రికి వివరించామన్నారు. సమ్మక్క సారక్క, సీతారామ ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులు ఇంత వరకు జరగలేదని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో తమ ప్రాజెక్టులకు ఎందుకు అభ్యంతరం చెబుతోందంటూ ఏపీపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తమ ప్రాజెక్టులకు, శాశ్వత కేటాయింపులు జరిగిన తర్వాతే నికర జలాలు ఉన్నాయనేది లెక్క తేలుతుందని ఆయన వివరించారు.తెలంగాణలో గోదావరి నదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు పూర్తయిన తర్వాత ఇతర ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. గోదావరి వరద జలాలను బనకచర్లకు తరలిస్తామని అంటున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.ఇక నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. నాగార్జునసాగర్, శ్రీశైలం నుంచి ఆంధ్రప్రదేశ్ తీసుకు వెళ్తున్న అధిక జలాలను ఆపాలని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌ను తాము కోరామన్నారు. కేంద్రం అత్యవసరంగా జోక్యం చేసుకొని ఈ అన్యాయాన్ని ఆపాలని ఆయనకు విజ్ఞప్తి చేశామన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.గోదావరిపై ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు తాము అభ్యంతరం చెప్పామని ఆయన స్పష్టం చేశారు. అయితే దీనిపై ఏపీ నుంచి ఎటువంటి



నివేదిక రాలేదని.. ఈ అంశంలో తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కృష్ణా ట్రిబ్యునల్ ద్వారా తెలంగాణకు అధిక నీరు ఇచ్చేలా సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు ఆయన చెప్పారు. పాలమూరు రంగారెడ్డి, సమ్మక్క సారక్క, సీతారామ సాగర్ ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతోపాటు నిధులు సైతం ఇవ్వాలని తాము అడిగాని వివరించారు.అలాగే కృష్ణా నదిలో శ్రీశైలం, నాగార్జున సాగర్ సహా ఇతర ప్రాజెక్టులలో టెలీ మెట్రీ పరికరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. అవసరమైతే.. టెలీమెట్రీల కోసం తెలంగాణ, ఆంధ్రా వాటా ఖర్చు సైతం తామే భరిస్తామని కేంద్రానికి స్పష్టం చేశామని వివరించారు. తమ ఈ ప్రతిపాదనపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ సానుకూలంగా స్పందించారన్నారు.మరోవైపు ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ నుంచి తెలంగాణకు 50 ఏళ్ల పాటు దీర్ఘకాలిక వడ్డీ లేని రుణం ఇవ్వాలని కోరామన్నారు. అలాగే మేడిగడ్డ, సుందిళ్ల ప్రాజెక్టులపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (%చీణూూ% ) నుంచి త్వరగా నివేదిక అందేలా ఆదేశించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అయితే తెలంగాణ జల వనరుల విషయంలో కేంద్రం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, తాను.. బలమైన వాదనలు వినిపించామని తెలిపారు.కృష్ణా జలాల వివాదంలో రోజు వారీగా కేంద్రం జోక్యం చేసుకుంటుందని హామీ ఇచ్చిందని చెప్పారు. అదే విధంగా దీర్ఘకాలికంగా బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని కోరాన్నారు. తుమ్మడిహట్టి సమీపంలో గతంలో కాంగ్రెస్ ప్రతిపాదించి పనులు మొదలు పెట్టనున్నామన్నారు. ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు విషయంలో కూడా కేంద్రంతో చర్చించామన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి భూసేకరణ విషయంలో సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు వివరించారు.

## రేవంత్ చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలే హరీశ్ రావు ధ్వజం

హైదరాబాద్ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు మాట్లాడారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ధ్వజమెత్తారు. . తమ హయాంలో ఎస్ఎల్‌బీసీ కోసం రూ.3 వేల కోట్లకుపైగా ఖర్చు చేసి 11 కిలోమీటర్లు తవ్వినట్లు చెప్పారు. ఈ విషయంపై ఎక్కడికైనా చర్చకు రమ్మంటే వస్తానన్నారు. తాను చెప్పింది తప్పు అని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు. హైదరాబాద్ లో నేడు మీడియాతో మాట్లాడుతూ, తాను ఎంజాయ్ చేయడానికి దుబాయ్ వెళ్లానని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారని, అయితే తన మిత్రుడి కూతురు పెళ్లి వేడుకకు వెళ్లానని చెప్పారు.. తాను ఫిబ్రవరి 21వ తేదీన దుబాయ్‌కి వెళితే 22 ఉదయం ఎస్ఎల్‌బీసీ ఘటన జరిగిందన్నారు.అయినా ప్రభుత్వంలో ఉన్న మీరు రెస్క్యూ పనులు చేయాలి. కానీ మమ్మలను అంటే ఎలా? అని రేవంత్ ను నిలదీశార్నె. గతంలో కూడా కాళేశ్వరం విషయంలో ఇలాగే మాట్లాడారని ఫైర్ అయ్యారు.. కాళేశ్వరంను తమకు అప్పగించండి చేసి చూపిస్తాం అంటే తోక ముడిచారని గుర్తు చేశారు.ఇప్పుడు కూడా మీ వల్ల కాదు అంటే చెప్పండి.. మేము రెస్క్యూ చేసి చూపెడతాం. పది రోజులు అయినా డెడ్ బాడీలు ఇంకా బయటకు తీయలేదు. మృతదేహాలను బయటకు తీసిన తర్వాత కచ్చితంగా డీఎన్ఏ టెస్టులు నిర్వహించాలి. మేము వెళితే టన్నెల్ వరకు రానీయలేదు.

## నల్లగొండ, వరంగల్, ఖమ్మం టీచర్ స్థానంలో పీఆర్‌టీయూ ముందంజ

హైదరాబాద్ ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కౌంటింగ్ కొనసాగుతోంది. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి ముందంజలో ఉన్నారు. మొత్తం 25,797 ఓట్లు ఉండగా 24,132 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు అందిన సమాచారం మేరకు పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డికి 6035 ఓట్లు, యూటీఎఫ్ అభ్యర్థి నర్సిరెడ్డికి 4820 ఓట్లు, స్వతంత్ర్య అభర్థి హర్షవర్ధన్‌కు 4437ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి పూలరవీందర్ కు 3115 ఓట్లు, బీజేపీ అభ్యర్థి సరోత్తం రెడ్డికి 2289 ఓట్లు లభించాయి.ముగిసిన నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు.

చెల్లుబాటు అయిన ఓట్లు 23, 641 చెల్లని ఓట్లు 494% %గెలుపు కోటా ఓట్లు 11,822 గా నిర్ధారణ% %శ్రీపాల్ రెడ్డి -6035 % అలుగుబెల్లి నర్సిరెడ్డి-4820.. హర్షవర్ధన్ రెడ్డి-4437.. పూల రవీందర్-3115% %పులి సరోత్తం రెడ్డి-2289% 2040 సుందర్ రాజు

**భారీగా చెల్లని ఓట్లు!**

కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ గ్రాడ్యుయేషన్ శాసనమండలి నియోజకవర్గంలో చెల్లని ఓట్లు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వ్యాలీడ్, ఇన్ వ్యాలీడ్ ఓట్లను సపరేట్ చేస్తున్నారు. పట్ట భద్రుల కౌంటింగ్ లో పెద్ద మొత్తంలో చల్లని ఓట్లు నమోదు అవుతుండడం గమనార్హం. ఈ ప్రభావం ఎవరి పై పడుతుందోనని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు.

## కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు.. భారీగా చెల్లని ఓట్లు..

కరీంనగర్, ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో టీచర్స్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రారంభించారు. పట్టభద్రుల ఓట్ల లెక్కింపుకు 21 టేబుళ్ళు, టీచర్స్ ఓట్ల లెక్కింపుకు 14 టేబుళ్లు ఏర్పాటు చేశారు. ముందుగా బ్యాలెట్ బాక్సుల్లోని ఓట్లను కుప్పగా పోసి కట్టలు కట్టే ప్రక్రియ ప్రారంభించారు. 50ఓట్లకు ఒక కట్ట కడుతున్నారు. కట్టలు కట్టే ప్రక్రియ పూర్తయ్యాక అభ్యర్థుల వారిగా మొదటి ప్రాధాన్యత ఓటు ప్రకారం వేరు చేయనున్నారు. ఆ తర్వాత లెక్కింపు చేపట్టి ఎవరికి ఎన్ని వచ్చాయని తేలుస్తారు.ఓట్ల లెక్కింపునకు సుదీర్ఘ సమయం పట్టే అవకాశం ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రానికి చేరుకున్న కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ గౌడ్ లతో పాటు ఇతర అభ్యర్థులు చేరుకున్నారు. పట్టభద్రుల స్థానానికి 56మంది అభ్యర్థులు పోటీ పడుతుండగా 3,55,159 మంది పట్టభద్రుల ఓటర్లలో 2,50,328 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. టీచర్స్ స్థానానికి 15మంది అభ్యర్థులు పోటీ పడుతుండగా టీచర్స్ ఓటర్లు 27,088 మందికి గాను 24,968 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఓట్ల లెక్కింపునకు మూడు షిఫ్టుల్లో కౌంటింగ్ సిబ్బందిని నియమించారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశారు. కౌంటింగ్ జరిగే అంబేద్కర్ స్టేడియం వద్ద అడిషనల్ డీసీపీతో పాటు ఆరుగురు ఏసీపీలు, 18మంది సీఐలు, 30మంది ఎస్సైలతో సహా 400 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఫలితం ఈరోజు సాయంత్రం వరకు వస్తుందని భావిస్తున్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఫలితం మాత్రం ఇవాళ వెలువడే అవకాశం లేదని మంగళవారం రాత్రి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

**భారీగా చల్లని ఓట్లు..**

ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ లో గ్రాడ్యుయేట్లు పెద్ద మొత్తంలో చెల్లని ఓట్లు వేసినట్లు సమాచారం. కౌంటింగ్ ప్రక్రియలో భాగంగా ఎన్నికల సిబ్బంది వ్యాలీడ్, ఇన్ వ్యాలీడ్ ఓట్లను సపరేట్ చేస్తున్నారు. పట్టభద్రుల కౌంటింగ్ లో పెద్ద మొత్తంలో చెల్లనిఓట్లు నమోదు అవుతుండడం గమనార్హం. ఈ ప్రభావం ఎవరిపై పడుతుందోనని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు.

## కేంద్ర నిధులు అడ్డుకుంటున్న కిషన్ రెడ్డి

### -మంత్రి పొన్నం

### - బిఆర్ఎస్ బినామీగా మారిన కేంద్ర మంత్రి

### - రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ రూరల్ కేంద్రం నుంచి నిధులు తేవడం లో కిసాన్ రెడ్డి కి ప్రణాళిక లేదని, కేంద్రం హామీలు ఇచ్చిన నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా, కిషన్ రెడ్డి వల్లే రాష్ట్రానికి నిధులు రావడం లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. సోమవారం హుస్నాబాద్ మంత్రి క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి రావాల్సిన అంశాలపై కేంద్రానికి ఎప్పటికప్పుడు విజ్ఞప్తి చేస్తున్నా రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. వరంగల్ ఎయిర్ పోర్టు తన వల్లే వచ్చిందని పక్క రాష్ట్ర కేంద్ర మంత్రి తో చెప్పించుకున్న ఘనత కిషన్ రెడ్డిదన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ ను తొలగించి కేసీఆర్ బినామిగా కిషన్ రెడ్డి అధ్యక్షుడు అయ్యాడన్నారు. ఇప్పుడు కూడా బిఅర్ఎస్ కు బినామీగా ఉన్నాడని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి జరగడం కిషన్ రెడ్డికి ఇష్టం లేదన్నారు. మేమేమీ కిసాన్ రెడ్డినీ బిచ్చం అడగడం లేదని, రాష్ట్రఅభివృద్ధికి నిధులు అడుగుతున్నామన్నారు. తెలంగాణ అభివృద్ధి నిరోధకులుగా ఇక్కడి కేంద్ర మంత్రులు ఎందుకు ప్రవర్తిస్తున్నారో చెప్పాలన్నారు. తెలంగాణకు అభివృద్ధి ప్రాజెక్టులు ఎందుకు రావడం లేదో కేంద్ర మంత్రులు చెప్పాలన్నారు. కేంద్రంలో కులగణన ఆమోదింప చేసే బాధ్యత కేంద్ర మంత్రులు తీసుకోవాలన్నారు. కుల గణనపై నేను స్వయంగా కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులకు ఫారాలు పంపిన వివరాలు ఇవ్వలేదన్నారు. కుల గణన పై బిఅర్ఎస్ కు మాట్లాడే నైతిక హక్కు ఇక లేదన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బోలిశెట్టి శివయ్య, మార్కెట్ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, చిత్తారి పద్మ రవీందర్ ,వెన్న రాజు తదితరులు పాల్గొన్నారు.


## తిప్పారం ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన




**అక్షర విజేత కొండపాక**

కుకునూరు పల్లి మండలం తిప్పారం ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా మనీష్ పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్ బహదూర్ మాట్లాడుతూ నాయకత్వ విలువలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. స్వయం పాలనతో బాధ్యతలు తెలుస్తాయన్నారు. మండల ఎంఈఓ బచ్చలి సత్తయ్య సందర్శించి విద్యార్థులను అభినందించారు.కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయులు శివకుమార్, ఆంజనేయులు, రవీందర్, అరుణ ,అనిల్ కుమార్, కనకయ్య లు పర్యవేక్షించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## పలు గ్రామాలకు సాగు నీటి కాలువలు పూర్తి చేసి సాగునీరు అందివ్వాలి



**అక్షర విజేత కొండపాక**

మల్లన్న సాగర్ నుంచి కొండపాక మండలం రాంపల్లి, బందారం, అంకిరెడ్డిపల్లి, దర్గా గ్రామాలకు కాలువలను నిర్మించి సాగు నీరు ఇవ్వాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి అధికారులను కోరారు. సోమవారం సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ కు వినతి పత్రం అందజేశారు. మల్లన్న సాగర్ నుంచి తపాస్ పల్లి రిజర్వాయర్ కు అండర్ గ్రౌండ్ కాలువను త్వరగా పూర్తిచేసి భూములు కోల్పోయిన వారికి పరిహారంఇప్పించాలన్నారు.ఆయన వెంట డి సి సి బి ఉమ్మడి మెదక్ జిల్లా చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మాజీహౌసింగ్ చైర్మన్ భూమిరెడ్డి, కొండపాక మండల పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ వాసర లింగారావు కాంగ్రెస్ నాయకులు బందారం పరుశరాములు, గంగాధర్, కోపరేట్ డైరెక్టర్ బూర్గుల సురేందర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగాపల్లి సమీపంలో వద్ద ఘోర రోడ్డు ప్రమాదం.

**-బైక్ ను ఢీ కొట్టిన కారు, కడకక్కడే మృతి చెందిన జంగయ్య.**

**-తీవ్ర గాయాలైన భార్య, కూతురుని ఆస్పత్రికి తరలింపు.**

**-కారు డ్రైవర్ వేగంగా నిర్లక్ష్యంగా నడపడంతోనే వ్యక్తి మృతి.**





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆగాపల్లి చౌరస్తా వద్ద సోమవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. నల్గొండ జిల్లా మర్రిగూడెం మండలం ఎరుగళ్ళపల్లి గ్రామానికి చెందిన జంగయ్య తండ్రి రాములు వయస్సు 27 సంవత్సరాలు, వృత్తి డ్రైవర్ తన భార్య పార్వతమ్మ (25), కూతురు అశ్విత (9) తో కలిసి ఆగపల్లి నుండి ఇబ్రహీంపట్నం వస్తుండగా ఇబ్రహీంపట్నం నుండి ఆగాపల్లి వైపు వస్తున్న కారు నిర్లక్ష్యంగా వేగంగా వచ్చి బైకును ఢీకొట్టడం తో జంగయ్య అక్కడికక్కడే మృతి చెందగా, తన భార్య, కూతురు తీవ్ర గాయాలయ్యాయి. తన భార్య పరిస్థితి విషమంగా ఉంది. కారు డ్రైవర్ నర్సింగ్ రావు తండ్రి శ్రీనివాస్ రావు, వయస్సు 54 సంవత్సరాలు, టైలర్ పనిచేసుకుంటాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం మధ్యాహం 12:40 గంటలకు మృతుడు తన హెూండా షైన్ బైక్‌పై అగాపల్లి గ్రామం నుండి ఇబ్రహీంపట్నం వెళ్తుండగా అతని భార్య మైలారం పార్వతమ్మ, వయస్సు 25 సంవత్సరాలు అతని కుమార్తె అశ్విత (9 సంవత్సరాలు), వారు దారిలో ఆగపల్లి గ్రామానికి చెందిన జేబీ వెంచర్ సమీపంలోకి చేరుకున్నారు, ఇంతలో నెక్స కార్ ఇబ్రహీంపట్నం నుంచి అగపల్లి గ్రామానికి వెళ్తున్న కారును అతివేగంగా, నిర్లక్ష్యంగా నడిపి, ఎదురుగా నుండి మరణించిన బైక్‌ను ఢీకొట్టింది. దీంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందగా, భార్య, కుమార్తె తీవ్ర రక్తస్రావమైంది. మెరుగైన వైద్య నిమిత్తం భార్య, కూతురిని నగరంలోని బృంగి హాస్పిటల్ కు తరలించడం జరిగింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మంచాల సీఐ మధు తెలిపారు.

# ప్రజా అర్జీలను వెంటనే పరిష్కరించాలి







**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్-**

**-ప్రజావాణి అర్జీల కంప్యూటర్ నమోదీకరణను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**-ప్రజావాణిలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**

**అక్షర విజేత ఖమ్మం :**

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ముందుగా కలెక్టరేట్ లోని ప్రజావాణి దరఖాస్తుల నమోదు కంప్యూటర్ సెక్షన్ కు వెళ్లి అర్జీల నమోదును పరిశీలించారు. దరఖాస్తులను స్పష్టంగా కనపడే విధంగా స్కానింగ్ చేయాలని సూచించారు. అనంతరం చేయూత పెన్షన్ సహాయక కేంద్రం తనిఖీ చేసి తగు సూచనలు చేశారు. ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తమ శాఖకు వచ్చిన అర్జీలను మరొకమారు పరిశీలన చేసి, పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. సత్తుపల్లి మండలం చెరుకుపల్లి గ్రామ నివాసి తాటి రాములు సర్వే నెంబర్ 113 లో గిరిజనుడైన తన భూమిని గిరిజనేతరులు ఆక్రమించారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సత్తుపల్లి తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం కార్పొరేషన్ ప్రకాశ్ నగర్ కు చెందిన సి.హెచ్. విజయ్ కుమార్ తన వ్యాపార నిమిత్తం బ్యాంకు నుండి లోన్ మంజూరు చేయించి దివ్యాంగుల కోటాలో మూడు చక్రాల ఎలక్ట్రిక్ బండి ఇప్పించగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ మెప్మా అధికారికి రాస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం నగరానికి చెందిన బత్తుల వినయ్ కుమార్ తాను వంద శాతం దివ్యాంగుడినని, దివ్యాంగుల కోటలో తనకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కల్లూరు మండలం నివాసిని ఎన్. సుజాత ప్రభుత్వ పాఠశాలల్లో ఏడవ తరగతి వరకు చదువుకున్నానని, కల్లూరు లోని నాగార్జున సాగర్ ప్రాజెక్టులో ఉన్న ఇరిగేషన్ కార్యాలయంలో స్వీపర్ పోస్ట్ ఖాళీగా ఉందని దివ్యాంగుల కోటాలో తనకు ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డీఈ ఎన్.ఎస్.పి. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రజావాణిలో డిఆర్వో పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ





**అక్షర విజేత ఖమ్మం :**

మహిళా దినోత్సవం 2025 వేడుకలు పోస్టర్ ను ముజామిల్ ఖాన్ ఐఏఎస్ కలెక్టర్ మరియు జిల్లా మ్యాజిస్ట్రేట్ , అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ , కలెక్టరేట్ లో ఆవిష్కరించారు ఈ కార్యక్రమం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలు జి ఉషశ్రీ కార్యదర్శి పి సుధారాణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టీజీవో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి ట్రెజరర్ కే శేషు ప్రసాద్ హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సూరంపల్లి రాంబాబు హాజరయ్యారు.మార్చి 8 వ తారీకు ఉదయం 10:00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వివిధ క్రీడల పోటీ కార్యక్రమాలు ఉంటాయని జిల్లాలోని గెజిటెడ్ అధికారులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా గెజిటెడ్ అధికారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు మహిళలు జిల్లాలో వివిధ విభాగాలలో సమర్థవంతంగా వారి బాధ్యతలు నిర్వహిస్తున్నారని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వాహకులు, కార్యవర్గ సభ్యులు వై మంజుల సంయుక్త కార్యదర్శి, కె విజయలక్ష్మి ఆర్గనైజింగ్ సెక్రటరీ, బి శారద పబ్లిసిటీ సెక్రటరీ, ఆశాలత డిస్టిక్ పంచాయతీ ఆఫీసర్, కళావతి బాయ్ డిఎం అండ్ హెచ్ ఓ, రాజేశ్వరి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, అరుణ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, పద్మశ్రీ డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్, జి జ్యోతి బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్, ఎన్ మాధవి ఎంప్లాయిమెంట్ ఆఫీసర్, డి పుష్పలత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మిషన్ భగీరథ, ఎన్ విజయలక్ష్మి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్, ఎన్ కనకదుర్గ, బి నాగేంద్ర కుమారి, ప్రమీల, డి సుజాత, లావణ్య, వాణిశ్రీ, వాసవిరాణి, ఉదయశ్రీ, చంద్రకళ, నాగమణి, జోష్ణ, వీరభద్రమ్మ, విజయ్ కుమారి, సరళ దేవి, నాగమణి, ప్రమీల, రమాదేవి, అనిత, సుమ మాధురి, కృష్ణకుమారి మరియు మహిళా గెజిటెడ్ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దివ్యాంగులకు కలెక్టరేట్ లో మార్చి 5 నుంచి ఉచితంగా భోజనం







**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

జిల్లా కలెక్టరేట్ కు వివిధ పనుల నిమిత్తం వచ్చే దివ్యాంగులకు ఉచిత భోజన సదుపాయాన్ని మార్చి 5వ తారీఖు నుంచి కల్పించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులు తమ సమస్యల పరిష్కారం , వివిధ పనుల కోసం సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కలెక్టరేట్ కు వస్తున్నారనే అంశం దృష్టిలో ఉంచుకొని పని దినాలలో వారికి కలెక్టరేట్ క్యాంటీన్ నందు మధ్యాహ్నం ఉచిత భోజన వసతి కల్పించాలని నిర్ణయించామని అన్నారు. అన్నం, ఆకు కూర పప్పు, రోటి, పచ్చడి, 2 కూరలు, సాంబార్/రసం, పెరుగుతో మంచి భోజనం దివ్యాంగులకు అందించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కలెక్టరేట్ నందు ఉన్న వివిధ కార్యాలయాలకు కూపన్లు పంపడం జరుగుతుందని, 40 శాతం వైకల్యం గల దివ్యాంగులకు వీటిని జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఒక్కొక్క భోజనానికి 80 రూపాయల చొప్పున క్యాంటీన్ కు చెల్లించడం జరుగుతుందని, ప్రతిరోజు జారీ చేసిన కూపన్, దివ్యాంగుల వివరాలు రిజిస్టర్ లో నమోదు చేసుకుంటామని, నెలకు ఒకసారి క్యాంటీన్ నిర్వాహకులకు బిల్లుల చెల్లింపు చేస్తామని అన్నారు. కలెక్టరేట్ కు వివిధ పనులపై వచ్చే దివ్యాంగులకు చక్రాల కుర్చీ సదుపాయం కల్పించేందుకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం నందు ఇద్దరు సిబ్బందిని కేటాయించాలని కలెక్టర్ సూచించారు. దివ్యాంగులకు ఉచిత భోజన సదుపాయం కల్పిస్తున్నామనే విషయాన్ని తెలియజేస్తూ కలెక్టరేట్ అన్ని విభాగాల ప్రవేశ మార్గాలలో సూచన బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 5 నుండి దివ్యాంగులకు ఉచిత భోజన సదుపాయం ప్రారంభమవుతుందని దివ్యాంగులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.





# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం.





**- రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు వెంటనే రాజీనామా చేయాలి.**

**- ప్రజా సమస్యలపై మార్చి నిరంత ఉద్యమాలు ఉధృతం చేస్తాం...**

**- వామపక్షాలతో కలిసి బలమైన ఉద్యమాలు నిర్మిస్తాం..**

**-ఎస్ ఎల్ బి సి కార్మికుల ప్రమాదానికి గత ప్రభుత్వమే కారణం...**

**- సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో జరిగిన సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ బడ్జెట్ లో రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వర్గాలకు నిధులు కేటాయింపులు మొండి చేయి చూపిందన్నారు. ప్రధానంగా దళితులు, బలహీన వర్గాలు, విద్య, వైద్యం రంగాలకు ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయించలేదన్నారు. కేంద్ర బడ్జెట్ లో రైల్వే కోచ్ లకు నిధులుకేటాయించలేదన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీకి కేటాయింపులు లేవన్నారు. రైతులకు పదివేల కోట్లు, ఎరువులకు 11 వేల కోట్లు సబ్సిడీ తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీకి 86 వేల కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. నిరుద్యోగ యువతకు బడ్జెట్ లో మొండి చేయి చూపారని అన్నారు. తక్షణమే బిజెపి ప్రభుత్వం బడ్జెట్ ను పునర్సమీక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి నిధులు కేటాయింపు కోసం బిజెపి ఎంపీలు కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని లేకుంటే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు అనుగుణంగా బడ్జెట్ కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో 30 లక్షల మంది ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారందరికీ ఇండ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలను సక్రమంగాకొనసాగించాలన్నారు. మార్చి నెల మొత్తం ప్రజా సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో సర్వే నిర్వహించి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను నిర్వహించాలని కోరారు. ఎస్ఎల్ బి సి కార్మికుల పరిస్థితి దారుణంగా ఉందని వారి కుటుంబ సభ్యులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని అన్నారు. ఇతర రాష్ట్రాల నుండి బతుకుతెరువు కోసం వచ్చి వారుఇలా ప్రమాదాలకు గురికావడంబాధాకరమన్నారు. దీనికి కారణం గత ప్రభుత్వం అనుసరించిన విధానాలే అని అన్నారు. ఈ ప్రభుత్వం కూడా సరైన జాగ్రత్తలు పాటించి ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది అన్నారు. ఈ ఘటనపై నిపుణులతో న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీలతో కలిసి ప్రజా సమస్యలపై పని చేస్తామన్నారు. వామపక్షాలు, సామాజిక సంఘాలను కలుపుకొని రాష్ట్రంలో బలమైన ప్రజా ఉద్యమాలను రూపొందించేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని అన్నారు.

రైతాంగ సమస్యలు పరిష్కరించాలి. జూలకంటి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ రైతు పండించిన సన్నధాన్యానికి క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇచ్చిన హామీని నేటికీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని అన్నారు. రైతు భరోసా రైతులందరికీ అందించాలని కోరారు. తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ నియోజకవర్గాలలో ఎస్సారెస్పీ ద్వారా నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీరు రాకపోవడంతో పొలాలు ఎండిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎండిపోయిన వరిపంటకు ఎక్కరాకు 30 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు. మిర్చి పంటకు కింటాకు 25 వేల రూపాయలు ధర ఇవ్వాల్సి ఉండగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా కింటాకు 12 వేల రూపాయలు మాత్రమే ధర వస్తుందన్నారు. మిర్చి రైతులకు కనీసం మద్దతు ధర ఇచ్చి ఆదుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

6 గ్యారంటీలు వెంటనే అమలు చేయాలి. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ఉచిత బస్సు మినహా ఏ పథకం సక్రమంగా అమలు కావడం లేదన్నారు. రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలు రేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే రేషన్ కార్డులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పదే పదే ఆలస్యం చేస్తుందని ఆరోపించారు. వృద్ధులు వితంతులు వికలాంగులు ఒంటరి మహిళలకు పెంచుతామన్న పింఛన్లు నేటికీ పెంచలేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మార్చి నెల మొత్తం ఉద్యమాలు చేస్తామన్నారు. అంతకుముందు సిపిఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశం సందర్భంగా పార్టీ పతాకాన్ని సిపిఎం సీనియర్ నాయకులు బాబు సాబ్ ఆవిష్కరించారు.

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ విస్తృతస్థాయి స్థాయి సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి పాల్గొన్నారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన తర్వాత మొట్టమొదటిసారిగా సూర్యాపేటకు వచ్చిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని కొత్త బస్టాండ్ వద్ద స్వాగతం పలికి వందలాది మోటార్ సైకిల్ తో సూర్యాపేట పట్టణ ప్రధాన వీధుల గుండా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ప్రజాసంఘాలు, మరియు వివిధ మండల కమిటీలు జాన్ వెస్లీ శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## గీటురాయి వారపత్రిక ముద్రించిన రమజాన్ ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన మంత్రి తుమ్మల



అక్షర విజేత ఖమ్మం:

రమజాన్ ఉపవాసాల పరమార్ధమేమిటి? సహెరీ, ఇఫ్తార్ శుభాల సంగతులు, రమజాన్ మనలో ఎలాంటి మార్పు కోరుతుంది తదితర విశేషాల సమాహారంతో గీటురాయి వారపత్రిక ముద్రించిన రమజాన్ ప్రత్యక సంచికను రాష్ట్ర వ్యవసాయ శాఖ , మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతు రమజాన్ పండగ మతసామరస్యానికి సోదర భావానికి ప్రతికని ఈ పండగను ముస్లింలందరూ జాతియా పండుగలా ముస్లిమేతరులతో కలిసి జరుపుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా ముస్లింలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ తమ ప్రభుత్వం ఎల్లప్పుడు మైనార్టీలకు అండగా ఉంటుందన్నారు. అనంతరం జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు సాధిక్ అహ్మద్, రాష్ట్ర మాజీ కార్యదర్శి ముహమ్మద్ ఇల్యాస్, జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా, నాగరిక వికాస్ కేంద్రం మేనేజింగ్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ ముజీబ్ రమజాన్ ప్రత్యక సంచిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు అనంతరం సాధిక్ అహ్మద్ మాట్లాడుతూ రమజాన్ ఉపవాసాలు మనిషిలో ఎలాంటి మార్పు తీసుకొస్తాయో ఇందులోని వ్యాసాలు చక్కటి స్ఫూర్తినింపుతాయని ఆయన అన్నారు. ఇస్లామ్ పట్ల అపోహాలు, అపార్థాలను తొలగించి నాలుగు దశాబ్దాలుగా గీటురాయి పత్రిక భిన్న వర్గాలకు వారధిగా నిలుస్తోందని ఆయన అన్నారు. ఈ పత్రికను ప్రజల్లోకి తీసుకెళ్లి రమజాన్ విశిష్టత గురించి తెలియజేయాలని ఆయన చెప్పారు. పవిత్ర రమజాన్ నెల విశిష్టతపై రచయితలు చేసిన విశ్లేషణలు చక్కని అవగాహన కల్పిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, ఖిల్లా, ఇంద్రనగర్, ఇస్లాంపేట అధ్యక్షులు అబ్దుల్ మలిక్, నిజాముద్దీన్, అబ్దుస్ సుబూర్, సభ్యులు , ఫయాజ్,ఇంతియాజ్, షేక్ ఇలియాస్, అబ్దుల్ రజాక్, గౌస్, ఎజాజ్ అహ్మద్ ,యమ్. పి.జె జిల్లా అధ్యక్షులు షక్ ఖాసిం కార్యకర్తలు, తదతరులు పాల్గున్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి



అక్షర విజేత కొండపాక

గ్రామాల్లోని మౌలిక వసతులు కల్పించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి అన్నారు. కొండపాక మండలం మర్పడగలో పలు వీధుల్లో సిసి రోడ్డు పనులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేసి అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో భూమ్ రెడ్డి,వెంకటేష్ గౌడ్,తిరుపతి రెడ్డి,రాజు ,భాస్కర్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిఘటన పోరాట యోధుడు రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 9వ వర్ధంతి సభని జయప్రదం చేయండి.

అక్షర విజేత ఖమ్మం:

మార్చి 11న ఖమ్మంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి, ప్రతిఘటనోద్యమ సారధి కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) తొమ్మిదవ వర్ధంతిని నిర్వహిస్తున్నామని సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, గౌని ఐలయ్య లు తెలిపారు. ఈరోజు సిపిఐ (ఎం -ఎల్ ) న్యూడెమోక్రసీ కార్యాలయంలో పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి ఎం . రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన ప్రెస్ మీట్ లో వారు మాట్లాడుతూ 60వ దశకం చివరి కాలంలో ప్రపంచంలోను, భారతదేశంలోనూ విప్లవాల ప్రభంజనం వేసిన కాలంలో దేశంలో నక్సల్బరీ రైతాంగ సాయుధ పోరాటం ప్రత్యమ్నాయ పోరాట పంథను నిర్మాణాన్ని ఎజెండాగా మన ముందుంచిందని, ఈ పోరాట ప్రభావంతో విప్లవాల వెలువ పెల్లుబికిందని, ఈ ప్రభావాలతో కొనసాగిందే గోదావరిలోయ గిరిజన రైతాంగ ప్రతిఘటనోద్యమమని ఈ పోరాటాలు దేశంలోని యువతను మేల్కొల్పాయని, ఆ పోరాట స్ఫూర్తితో కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) సాధారణ విద్యార్థినుండి విప్లవోద్యమ నిర్మాణానికి మారుపేరుగా రూపొందాడని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం వారసత్వం కలిగిన ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో కామ్రేడ్ రవన్న జన్మించారని అన్నారు. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజలకు భూములు పంచిపెట్టారని నిర్బంధ కాలంలో అడవి బాటపట్టి , అజ్ఞాత దళ కమాండర్ గా 48 సంవత్సరాలు రహస్య జీవితం గడిపిన పోరాటయోధుడని అన్నారు. రహస్య జీవితం గడుపుతూనే ఆదివాసి గిరిజన ప్రజానీకం కోసం ఫారెస్ట్ వారికి వ్యతిరేకంగా పోరాడి లక్షలాది ఎకరాల పోడు భూములను సాధించి పెట్టారన్నారు. విప్లవ పార్టీల ఐక్యత కోసం నిరంతరం కామ్రేడ్ రవన్న కృషి చేశారని, విప్లవోద్యమం చీలికల వలన పేద ప్రజలకు అన్యాయం జరుగుతుందని పాలకవర్గాలకు లాభం చేకూరుస్తుందని రవన్న బలంగా విశ్వసించేవాడన్నారు . దోపిడీ పీడనా అణిచివేత లేని సమ సమాజం కోసం తుది శ్వాస వరకు పోరాడిన రవన్న భారత విప్లవోద్యమ ఎవనికి పై జరగని ముద్ర వేశాడన్నారు.నే డు కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ , షా ల ప్రభుత్వం ఆదివాసీ,మైనారిటీల మీద




దాడులు దౌర్జన్యాలను కొనసాగిస్తుందని, వీటిని వెంటనే నిలుపుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రశ్నించే గొంతుకలపై నిర్బంధాన్ని కొనసాగిస్తూ కేసులు పెడుతూ జైలుపాలు చేస్తూ , ఆపరేషన్ కగారు పేరుతో అమాయకపు ఆదివాసీలను బూటకపు ఎన్కౌంటర్లతో హతమారుస్తున్నారని ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలంటే ప్రజల ఎంత ఐక్యం కావాలని అందుకు కామ్రేడ్ రెవెన్యూ చూపిన బాటలో పయనించాలని వారు పిలుపునిచ్చారు. న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మార్చ్ 11న ఉదయం 11 గంటలకు జడ్పీ సెంటర్ నుంచి భక్త రామదాసు కళా క్షేత్రం వరకు ప్రదర్శన అనంతరం సభను నిర్వహిస్తున్నామని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం -ఎల్ ) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, అరుణోదయ నాగన్న, డేవిడ్ కుమార్ , ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, పాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకట్రామిరెడ్డి, జిల్లా నాయకులు వై.ప్రకాష్, ఎస్.కే.సుభాన్ , శీలం సుదర్శన్ , పి.విప్లవ్ కుమార్ , ఐ.వెంకన్న , వివి.రావు, కే.సురేష్ , పి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## పెళ్లిరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్న వితరణ కార్యక్రమం .. సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ.



అక్షర విజేత మునగాల

నేడు మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఉన్న ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో నరసింహా పురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ రమాదేవి దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ. ఇలా మా వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్నవితరణ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని. తమ ఇంట్లో జరిగే వివిధ కార్యక్రమాల సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు కనీసం ఒకరోజైనా వారి కడుపు నింపటం పరిపాటిగా మారిందని. ఇలాంటి కార్యక్రమాలు ఆశ్రమంలో నిర్వహించుకోవడం మానసిక ప్రశాంతత లభిస్తుందని. గత కొంతకాలంగా ఇలాంటి కార్యక్రమాల సందర్భంగా. వారితో కలిసి పంచుకోవడం. వారి కళ్ళల్లో ఆనందం చూడటం. వారి దీవెనలు ఆశీర్వాదాలు పొందడం చాలా సంతృప్తిగా ఉంటుందని. ఇలా నిరాధారణకు గురై ఎవరు లేని అనాధలకు ప్రతి ఒక్కరు ఇలా స్పందించి. వారి కుటుంబాలలో జరిగే వివిధ కార్యక్రమాల సందర్భంగా కనీసం ఒక రోజైనా వారికి మంచి ఆహారాన్ని అందించి అండగా నిలవాలని. సంపాదనలో కొంత ఇలాంటి పుణ్యకార్యాలకు సహకరించాలని మానవసేవే మాధవసేవ అన్న పదానికి సార్ధకత చేయాలని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో వేమూరి సత్యనారాయణ రమాదేవి దంపతులు. వారి బంధువులు నరేష్. గోపి ఆశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## మాదిగ ఉద్యోగుల సమాఖ్య ( మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ - ఎంఇఎఫ్ ) జిల్లా ఉపాధ్యక్షులు( వైస్ ప్రెసిడెంట్) గా డాక్టర్ . నెమ్మాది ఉపేందర్



**అక్షర విజేత మునగాల**


మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అనుబంధ ఉద్యోగ సంఘం అయిన మాదిగ ఉద్యోగుల సమాఖ్య (మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ -ఎం ఇ ఎఫ్ ) జిల్లా ఉపాధ్యక్షులు (వైస్ ప్రెసిడెంట్) గా సూర్యాపేట జిల్లా, మునగాల మండలం, తాడ్వాయి గ్రామ వాసి,..మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తాడ్వాయి తండా ప్రధానోపాధ్యాయులు డాక్టర్.నెమ్మాది ఉపేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని ఐ బి ఎస్ సెమినార్ హాల్ నందు జిల్లా నూతన కమిటీ ఎన్నిక సమావేశం జరిగింది ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేంద్ర ప్రసాద్, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్. కత్తి వెంకటేశ్వర్లు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న, రాష్ట్ర కోశాధికారి చింత జాన్విల్సన్,రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉట్కూరు జానకిరాములు హాజరయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేంద్ర ప్రసాద్, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో, రాష్ట్ర నాయకత్వం సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేంద్ర ప్రసాద్,జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్. కత్తి వెంకటేశ్వర్లు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న, రాష్ట్ర కోశాధికారి చింత జాన్విల్సన్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉట్కూరు జానకిరాములు మరియు ఇతర జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్. నెమ్మాది ఉపేందర్ మాట్లాడుతూ..మాన్యులు, పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ అన్న గారి నాయకత్వం లో,%ాజ% ల %ాదీజణ% వర్గీకరణ సాధించటం తో పాటు దళిత, గిరిజన, బడుగు, బలహీన, వెనుక బడిన వర్గాల,..బహుజన సమాజ శ్రేయస్సు కై జరిగే ఉద్యమాలు, పోరాటాలలో తన మేధస్సు, కలము, గళము తో తన వంతు పాత్ర ను పోషిస్తానని అన్నారు.


## ఇండో-ఖతార్ (రియల్ ఎస్టేట్ వెంచర్) క్షేత్ర ధర్మస్థలి లో ప్రజలు ప్లాట్లు కొని మోసపోవద్దు





**-సామాజిక కార్యకర్త ఎన్.రాములు**

స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సామాజిక కార్యకర్త ఎన్.రాములు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా , కొణిజర్ల మండలము , అమ్మపాలెం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్లు వరుసగా 594, 595, 11, 12, 18, 19,20 నందు చెరువకు వెళ్ళు జాలు గలదు . సదరు జాలును పూర్తిగా మూసివేసి దానిపై రోడ్డు నిర్మించి ప్లాట్లుగా విభజించినారు . నాలాను పూర్తిగా ఆక్రమించినందు వలన గ్రామ రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుచున్నారు . దీనివల్ల రైతుల పంటలు పూర్తిగా దెబ్బతింటున్నాయి . ఇండో - ఖతార్ ప్రాజెక్టు వారు సర్వే నెం. 7 నందు 3 ఎకరాల 35 కుంటల ఇనామ్ భూమిని ప్రాజెక్టు వారు ప్లాట్లుగా విభజించి అక్రమముగా విక్రయించుచున్నారు . ఇండో-ఖతార్ ప్రాజెక్టువారు అమ్మపాలెం గ్రామములో సర్వే నెంబర్లు వరుసగా 80లో భాగము. 80, 81, 83, 84, 90, 91, 92, 93, 106, 107, 110, 111, 112 లలో 41 ఎకరాల 30 గుంటలకు చెందిన వ్యవసాయ , వ్యవసాయేతర, బండ్లదారులు , పూర్వకాలము నుండి సహజ సిద్ధముగా ఏర్పడిన వర్షపు జలదారులు కలిగి ఉన్నాయి . స్థంభాద్రి పట్టణాభివృద్ధి సంస్థ (సుడా) నుండి అనుమతులు పొందాలంటే ముందుగా జలవనరుల శాఖ , నీటిపారుదల శాఖ నుండి ఎన్ ఓ సి లు తీసుకోవలసి ఉంటుంది . కాని ఇండో- ఖతార్ ప్రాజెక్టు (రియల్ ఎస్టేట్ వెంచర్) నిర్వహకులు జలవనరుల శాఖ , నీటిపారుదల శాఖ ఇంజనీర్లకు లక్షలాది రూపాయలు లంచాలు ఇచ్చి తప్పుడు ఎన్ ఓ సి లు తీసుకోవడం జరిగింది . మరియు సహాయ సంచాలకులు , జిల్లా సర్వే మరియు భూ రికార్డుల , తప్పుడు లొకేషన్ స్కెచ్లు ఇచ్చి లే అవుట్కు అనుమతులు పొందుటకు అధికారులను తప్పుద్రోవ పట్టించడం జరిగింది . ఇండో-ఖతార్ ప్రాజెక్టు (రియల్ ఎస్టేట్) వారికి కొణిజర్ల మండలము, అమ్మపాలెం గ్రామ పరిధిలో 41 ఎకరాల విస్తరణములో ఫైల్ నెంబర్ 425801/ ఎల్ పి/జీపీ /202452/0025/2024, %ఖ్వం%: 11-08-2024న ప్రాజెక్టుకు సుడా నుండి అక్రమంగా అనుమతులు పొందడం జరిగింది . అంతేగాక ఇండో- ఖతార్ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టు యాజమాన్యం రేరా అనుమతులు,








GOVERNMENT OF TELANGANA
STAMBHADRI URBAN DEVELOPMENT AUTHORITY (KHM)
PLANNING DEPARTMENT

Hence I request to the Collector & District Magistrate & Chairman SUDA, Khammam to appoint a Enquiry Officer as Revenue Divisional Officer, Khammam, so as to enable to take action in the matter.

Vice Chairman & Commissioner,
SUDA & KMC, Khammam

Copy to the Director, Planning , MA&UD, Telangana for favor of information.
Copy to the DT&CP, Hyderabad for information




Petition Monitoring System

Petition Details of '2746/GEN-GP/2025'(CMO-GEN3)

| | |
|---|---|
| Reg. No. | 2746/GEN-GP/2025 |
| Registered Date | 20/02/2025 |
| Registered By | CMO-GEN3 |
| Petitioner Name | N.Ramu |
| C/O | -- |
| Gist | Regarding high-level investigation and appropriate action on irregularities in real estate venture kesthra-2, Dharamasthali req- reg., 9441919630 |
| Address | -- |
| District Name | KHAMMAM |
| Mandal Name | -- |
| Village Name | -- |
| Responsible Officer | SPECIAL CHIEF SECRETARY, M.A.&.U.D.DEPARTMENT. |
| Currently At | SPECIAL CHIEF SECRETARY, M.A.&.U.D.DEPARTMENT. |
| Referred By | -- |
| Status | Pending |
| Remarks on Action Taken | |
| Endorsement | NECESSARY ACTION |

Petition Transactions

| OFFICER | DATE | REMARKS |
|---|---|---|
| SPECIAL CHIEF SECRETARY, M.A.&.U.D.DEPARTMENT. | 20/02/2025 | -- |
| CMO-GEN3 | 20/02/2025 | -- |

Petition Files

లేకుండా ఫ్లాట్లు విక్రయించడం జరుగుచున్నది. ప్రిలాంచ్ పేరుతో ప్లాట్ల విక్రయాలు జరుగుచున్నాయి. అంతేగాక డిటిసిపి ఉల్లంఘనలు భారీ స్థాయిలో జరిగాయి. ఇండో ఖతార్ రియల్ ప్రాజెక్టు నందు పలు కోర్టు వివాదాలు, ప్రైవేటు వ్యక్తుల మధ్య పంచాయితీలు, నెలకొని ఉన్నాయి. భవిష్యత్తో ప్లాట్లు కొనుగోలు చేసిన కొనుగోలుదారులు తీవ్ర సంక్షోభంలో పడే ప్రమాదం ఉందని కావున ఎవరు తొందరపడి కొనొద్దని కోరారు .

## ఖమ్మంపల్లి శివారులో అంటుకున్న అడవి

**-రెవెన్యూ,అటవీ భూముల్లో లేచిన మంటలు**

**-ట్రాక్రర్ దగ్ధం,మామిడి తోటలకు నష్టం**




**అక్షర విజేత కొండపాక**




కొండపాక మండలం ఖమ్మం పల్లి అడవి ప్రాంతంలో సోమవారం మంటలు లేచాయి. మంటలు విపరీతంగా రావడంతో వందలాది ఎకరాలకు మంటలు వ్యాపించి అంటుకున్నాయి. మంటల్లో ప్రైవేటు వ్యక్తుల చెందిన భూముల్లో పంటలు దగ్ధమయ్యాయి. మామిడి తోటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వల్లంగల్ల రాములు అనే రైతు ట్రాక్టర్ కాలిపోయింది. మంటలు గ్రామం వైపుకు చెలరేగడంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళన గురయ్యారు. వెంటనే ఫారెస్ట్ అధికారులకు, పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఫైర్ ఇంజన్ చేరుకొని సిబ్బంది మంటలను ఆర్పారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**అక్షర విజేత కొండపాక**




కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి శివారులో నడుచుకుంట వెళ్తున్న వ్యక్తిని మోటార్ సైకిల్ ఢీకొట్టడంతో తీవ్రగాయల గురైన వ్యక్తి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.కుకునూర్ పల్లి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం కుకునూరు పల్లి మండలం మంగోల్ గ్రామానికి చెందిన తోడేటి పెంటయ్య( 60) అనే వ్యక్తి మెదినీపూర్ లో బంధువుల వివాహం ఉంటే వెళ్లి అక్కడ నుంచి ఆదివారం రాత్రి నడుచుకుంటూ కొండపాక లోని బంధువుల ఇంటికి వెళ్తున్న క్రమంలో హైదరాబాద్ నుంచి కరీంనగర్ వైపు వెళుతున్న మోటార్ సైకిల్ ఢీ కొట్టింది. దాంతో ఆయనకు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం తెలుసుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది ప్రథమ చికిత్స చేసి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. మెరుగైన చికిత్స కోసం ఆర్.వి.ఎం ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## మామిడి సీజన్ లో సమస్యలు లేకుండా చూస్తాం.





**-రైతుల ప్రయోజనాలే మాకు ముఖ్యం.**

**-మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి.**

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

మామిడి సీజన్ కి సంబంధించి అన్ని విభాగాల అధికారులతో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం కలిసి సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. బాటసింగారం పండ్ల మార్కెట్ లో మామిడి దిగుమతులు వస్తున్న నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం కార్యాలయం ఆవరణలో మామిడి వ్యాపారస్తులు సంబంధిత అన్ని శాఖల అధికారులు, మార్కెట్ సిబ్బంది, పాలకవర్గంతో కలిసి సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మామిడి వ్యాపారులు సీజన్ లో ఎదుర్కొంటున్న సమస్యలను, సలహాలను తెలియచేయడం జరిగింది. వారు తెలియపర్చిన సమస్యలకు అధికారులు పాలకవర్గం సమాధానం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద మామిడి దిగుమతులు ఎగుమతులు బాటసింగారం పండ్ల మార్కెట్ లో జరుగుతున్నాయని, ఈ సంవత్సరం ఎటువంటి సమస్యలు లేకుండా చూస్తామని, రైతులు, వ్యాపారులు, అధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటామని అన్నారు. కనీస వసతులు, రైతులకు విశ్రాంతి, వైద్య సేవలు, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్, వంటి విషయంలో జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. ఎప్పుడు లేని విధంగా ముందస్తు జాగ్రత్తలు చర్యలు చేపడతామని అన్నారు. గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఒక కుటుంబంలా ఉండి ఎక్కడ సమస్య ఉన్న దగ్గరుండి పరిష్కరిస్తామని అన్నారు. అధిక కమీషన్లు వసూలు చేస్తే మార్కెట్ లైసెన్స్ రద్దు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ అంజిరెడ్డి, ట్రాఫిక్ సీఐ గట్టుమల్లు, ఫైర్ స్టేషన్ సీఐ యాదగిరి, మార్కెట్ వైస్ చైర్మన్ సిఎహ్.బాస్కర చారి, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్.శ్రీనివాస్, పాలకవర్గం సభ్యులు బండి మధుసూదన్ రావు, రఘుపతి రెడ్డి, జైపాల్ రెడ్డి, అంజయ్య, లక్ష్మి, నరసింహ, గోవర్ధన్ రెడ్డి, నవరాజ్, గణేశ్ నాయక్, మచ్చెందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు గుప్తా, ఇబ్రహీంతో పాటు మార్కెట్ కమిటీ అధికారులు, పలువురు వ్యాపారులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మార్చి10న జరిగే మిలియన్ మార్చ్ డే ను జయప్రదం చేయాలి

**-కరపత్రం ఆవిష్కరణ చేసిన నాయకులు**

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**




మార్చి 10న హైదరాబాద్ లో ట్యాంక్ బండ్ నుంచి గన్ పార్క్ లోని అమరవీలు స్థూపం వరకు పదివేల మంది తెలంగాణ ఉద్యమకారులతో జరిగే గ్రేట్ తెలంగాణ మిలియన్ మార్చ్ ను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల మహిళా వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు కోతి మాధవరెడ్డి, మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిడమర్తి లింగయ్య, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు కోడి సైదులు యాదవ్ పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో సోమవారం గ్రేట్ తెలంగాణ మిలియన్ మార్చ్ డే కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. 2011 మార్చి 10న సీమాంధ్ర దోపిడి పాలనపై తెలంగాణ ప్రజలు తిరుగుబాటు జెండా ఎత్తి దండెత్తిన రోజు అని, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ చరిత్రలో పోలీస్ బూట్ల చప్పులతో తుపాకి తూటాలతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరని గర్జించిన రోజని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధనలో పాల్గొన్న ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ప్రకటించిన 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఉద్యమకారులకు 30,వేల గౌరవ భృతి ప్రతినెల ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మిలియన్ మార్చ్ లో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ, తెలంగాణ ఉద్యమకారుల మహిళా వేదిక, తెలంగాణ ఉద్యమ కళాకారుల వేదిక, తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల వేదిక, తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్, పాల్గొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్, కె, యూసుఫ్ షరీఫ్, బంటు ఎల్లమ్మ, రాష్ట్ర సహాయ కార్యదర్శి మేడబోయిన గంగయ్య, జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి మురళి, జిల్లా ప్రధాన కార్యదర్శి అమృనాయక్, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు మామిడి శెట్టి అంజయ్య, ప్రధాన కార్యదర్శి భారీ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్ట్ పంపు హౌస్ ను పరిశీలించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




**- మంత్రితో కలిసి పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,శాసనసభ సభ్యులు పాయం వేంకటేశ్వర్లు , జారే ఆదినారాయణ**

అక్షర విజేత అశ్వాపురం :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం కుమ్మరి గూడెం గ్రామం వద్ద గల దుమ్ముగూడెం ఆనకట్ట ను అశ్వాపురం మండలంలో బిజీ కొత్తూరు గ్రామం వద్ద గల సీతారామ ప్రాజెక్ట్ పంపు హౌస్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ,శాసనసభ సభ్యులు పాయం వెంకటేశ్వర్లు , జారే ఆదినారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణా జలాల పంపిణీ లో కేంద్రం నిమ్మకు నీరెత్తినట్టు గా ఉందన్నారు. తెలంగాణకు నీటి కేటాయింపులు పై కేంద్ర జలశక్తి మంత్రి ని కలిసేందుకుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీ కి వెళ్ళారన్నారు, దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రప్రభుత్వం వివక్ష చూపిస్తుందన్నారు, సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ ల నుండి గోదావరి జలాలను. రాజీవ్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్ కు నీటిని విడుదల చేయనైనది,రేపటికి గొదావరి జలాలు వైరా రిజర్వాయర్ కు చేరుతాయని అన్నారు, రాజీవ్ కెనాల్ భూములు ఇచ్చిన రైతులకు చెక్కులు అందించడం జరుగుతుందని అన్నారు.. ఈ సందర్భంగా వైరా రిజర్వాయర్ కు ఆయకట్టు స్థిరకరణకు నీళ్లు ఇవ్వడాన్ని హర్షిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి, పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి కి, అదేవిధంగా స్థానిక శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుకుంటూ హర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగావైరా రిజర్వాయర్ ఆయకట్టు రైతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు



అక్షర విజేత ఖమ్మం :

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ ఆద్వర్యంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ గారు మాట్లాడుతూ ఆ దేవుడి ఆశీస్సులు జక్కిడి శివ చరణ్ రెడ్డి కి ఉండాలని వారికి వారి కుటుంబ సభ్యులకు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు సిద్ధించాలని ఆ దేవుడి ప్రార్థిస్తూ రానున్న రోజుల్లోఎల్ బి నగర్ ఎమ్మెల్యే విజయం సాధించి యువత కళల సాధకుడిగా అసెంబ్లీలో అడుగు పెట్టాలని,పెడుతాడు అని ఇది తన ఆకాంక్ష అలాగే వేలాది యువకుల ఆకాంక్ష అని అన్నారు.అలాగే సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకుడు బోడెపుడి రాజా ఆద్వర్యంలో వైరా రోడ్ లో నిర్వహించిన జన్మదినోత్సవ వేడుకలో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ .ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బెజ్జం గంగాధర్, ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, వైరా అసెంబ్లీ అధ్యక్షులు గరెడ్డిపల్లి కిషోర్,





ఎన్.ఎస్.యు.ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఆసిఫ్ అలీ, యూత్ కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షులు ప్రవీణ్, ఖాదర్ బాబా, సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకులు జోహార్ బాల్మ మంచ్ జిల్లా చైర్మన్ బానోత్ సైదేశ్వరరావు, షేక్ అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన ఎస్సీ వర్గీకరణ నివేదికలో ఉన్న లోపాలను సవరించి అన్ని కులాలకు న్యాయం చేయాలి

**-ఈ నెల 14 న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు రాక**

**-సూర్యాపేట జిల్లా కేంద్రంలో డప్పుల తో మహా ప్రదర్శన**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట జిల్లా బాబు జగ్జీవన్ రావు భవన్ లో ఎం ఆర్ పి ఎస్ - ఎం ఎస్ పి అనుబంధ సంఘాల సూర్యాపేట జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా ఎం ఆర్ పి ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా ఎం ఎస్ పి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమన్న మాదిగ ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కో-ఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ ఎం ఎస్ పి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతించి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన ఎస్సీ వర్గీకరణ నివేదికలో ఎస్సీలలో ఉండే 59 ఉపకులాలకు సామాజిక న్యాయం జరగలేదు అట్టి నివేదికలో ఉన్న లోపాలను సవరణ చేసి అన్ని కులాలకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని వారి వారి జనాభా తామాషా ప్రకారం వాటా కేటాయించాలని విజ్ఞప్తి చేస్తూ అదే విధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పర్యటనలో భాగంగా ఈనెల 14 న సూర్యాపేట జిల్లా కేంద్రంలో డప్పుల తో నిర్వహించబోయే మహా ప్రదర్శనను విజయవంతం చేయడం కొరకై సూర్యాపేట జిల్లాలోని ప్రతి గ్రామం నుండి మాదిగ బిడ్డలు ప్రతి ఒక్కరు డప్పును చంకన వేసుకొని రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ జాతీయ సీనియర్ నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, సూర్యాపేట నియోజకవర్గం కోఆర్డినేటర్స్ ఎర్ర వీరస్వామి మాదిగ, ఎం జె ఎఫ్ జిల్లా



నాయకుల ఒగ్గు విశాఖ, కొండపల్లి ఆంజనేయులు మాదిగ, గంట బిక్షపతి మాదిగ, మాదాసు గోపి మాదిగ, వినోద్ మాదిగ,బొడ్డు విజయ్ మాదిగ, బచ్చలకూరి ప్రసాద్ మాదిగ, మొలుగురి రాజు మాదిగ, బయ్యారపు రవీంద్ర మాదిగ, ఎమ్మార్పీఎస్ సూర్యపేట టౌన్ అధ్యక్షులు బొజ్జ వెంకన్న మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేడి కృష్ణ మాదిగ, సూర్యాపేట రూరల్ మండల అధ్యక్షులు తాటిపాముల నవీన్ మాదిగ, చివ్వేంల మండల అధ్యక్షులు కొంగల సతీష్ మాదిగ, పొట్టి పొంగు సతీష్ మాదిగ ఆవిరినేని మహేష్ మాదిగ మాదాసు శశి మాదిగ కష్టాల యాకోబు మాదిగ మాతంగి గోపి చందు ప్రశాంత్ మాదిగ మీసాల గోపి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టంగా ఇంటర్ పరీక్షలు


**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

జిల్లాలో మార్చి 5 నుండి మార్చి 25 వరకు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు ఇంటర్ మిడియేట్ వార్షిక పరీక్షలు జరుగుతాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.సూర్యాపేటలో 13 పరీక్ష కేంద్రాలు, కోదాడలో 8, నడిగూడెం లో 2,హుజూర్నగర్ లో 2,మఠంపల్లి లో 1,నేరేడుచర్ల లో 1,తిరుమలగిరి లో 2,తుంగతుర్తి లో 2,ఆత్మకూరు (ఎస్ )మండలంలో 1 పరీక్ష కేంద్రం జిల్లాలో మొత్తం 32 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు.విద్యార్థులు పరీక్ష కేంద్రాన్ని ఒక్క రోజు ముందుగానే చూసుకోవాలని అలాగే ప్రతిరోజూ పరీక్ష కేంద్రానికి ఒక్క గంట ముందుగానే చేరుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు.

# హాల్ టికెట్లు పేరుతో అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ నారాయణ కాలేజీ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి.



**-హాల్ టికెట్స్ ఇవ్వని కళాశాలపై చర్యలు తీసుకోవాలి. పుల్లూరి సింహాద్రి పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

ఫీజుల కోసం హాల్ టికెట్స్ ఇవ్వకుండా విద్యార్థులని ఇబ్బంది పెడుతున్న కార్పొరేట్ నారాయణ మరియు ఇతర ప్రైవేట్ కాలేజీ లపై చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి డిఐఈఓ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి.డిఎ.స్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్రారంభం అయ్యే నేపథ్యంలో ఇదే అదనుగా చూసి కార్పోరేట్ నారాయణ మరియు ఇతర ప్రైవేట్ కళాశాలల యజమాన్యాలు ఫీజులు చెల్లించలేదని విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వడం లేదని, దీని కారణంగా అనేక మంది విద్యార్థులు మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే ఇలాంటి కళాశాల పైన అధికారులు కఠినంగా చర్యలు తీసుకొని, ఇంటర్మీడియట్ చదువుతున్నా ప్రతి విద్యార్థికి కాలేజ్ ఫీజ్ తో సంబంధం లేకుండా హాల్ టికెట్స్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సకాలంలో ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించలేని మూలంగానే విద్యార్థులు ఇలాంటి నమస్యలను ఎదుర్కొంటున్నారని తక్షణమే ప్రభుత్వం మొత్తం బకాయిలను చెల్లించాలని కోరారు. రాష్ట్రంలో ఏ ఒక్క విద్యార్థి కూడా కళాశాల యాజమాన్యాల కారణంగా పరీక్ష రాయకపోయినా మానసిక ఇబ్బందులకు గురైన ఎలాంటి చర్యలకు పాల్పడిన ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని అలాంటి పరిస్థితులు రాష్ట్రంలో తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఇంటర్మీడియట్ బోర్డ్ పైన ఉందని వారు అన్నారు. ఈ విషయం పైన ప్రభుత్వం స్పందించక పోతే పి.డి.ఎస్.యు ఉద్యమం చేపడుతుంది అని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు, మహేష్,నవీన్,పవన్, వినయ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక దశలోనే వినికిడి సమస్యను నిర్మూలించుకోవాలి



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

ప్రాథమిక దశలోనే వినికిడి సమస్యను గుర్తించి వైద్య పరీక్షల తో సమస్యను నిర్మూలించుకోవాలని ఆడియాలజిస్ట్ డాక్టర్ విజయ్ కుమార్ అన్నారు. సోమవారం ప్రపంచ వినికిడి దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయల్ స్పీచ్ అండ్ హియరింగ్ క్లినిక్ లో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మాట్లాడారు పిల్లల్లో వినికిడి సమస్య రోజురోజుకు పెరిగిపోతుందని వాటిని మొదటి దశలోనే గుర్తించేలా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. వినికిడి సమస్యను పరిష్కరించేందుకు రాయల్ స్పీచ్ అండ్ హియరింగ్ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్పొరేట్ హాస్పిటలకు దీటుగా మా వద్ద తక్కువ ఖర్చులో వినికిడి పరీక్షలు నిర్వహించి చెవి మిషన్లు స్పీచ్ థెరపీ లిన్యూ బర్న్ స్కానింగ్, బ్యాటరీస్ వంటి సేవలను అందుబాటులో ఉంచామన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెం లో 50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ.22 కోట్లు మంజూరు

**-ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం**

**-త్వరలో ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ చేయనున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

అక్షర విజేత ఎర్రుపాలెం:



ఎంతోకాలం గా ఆసుపత్రి కోసం ఎదురుచూస్తున్నా మండల పరిసర గ్రామాల వేలాదిమంది ఆకాంక్షను నెరవేరుస్తూపూర్తిస్థాయిలో వైద్య సేవలు అందుబాటులో తీసుకొచ్చిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషి ఫలితంగా 50 పడకల ఆసుపత్రి మంజూరు చేస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ఎన్నికల సమయంలో ఎర్రుపాలెం మండల ప్రజానీకానికి ఇచ్చిన ఆనాటి మాట ప్రకారం ఈనాడు దానిని మంజూరు చేయించిన ఘనత, దార్శనికుడు, ప్రజా సేవకుడు భట్టి విక్రమార్కని మధిర వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బండారు నరసరావు హర్షం వ్యక్తం చేస్తూ కొనియాడారు. విద్యుత్ఉపకేంద్రం ఎదుట 50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి గాను ఇప్పటికే మూడు ఎకరాల భూమి కేటాయించడం జరిగిందని, మండల పరిసర గ్రామాల ప్రజలకు అత్యాధునికమైన వైద్య సేవలు త్వరలో అందుబాటులోకి రానున్నందున చాలా గర్వంగా ఉందని ఈ సందర్భంగా మండల ప్రజా పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు మల్లు విక్రమార్కలకు తెలియజేశారు. వైద్యం కోసం విజయవాడ, ఖమ్మం ,హైదరాబాదు వంటి పట్టణాలకు వెళ్ళలేక అనేక వ్యయ ప్రయాసలకు మండల ప్రజలు గురయ్యారని ఇకమీదట ఆ ఇబ్బందులు భవిష్యత్తులో ఉండవని మన సాధక బాధలను గమనంలో ఉంచుకొని 50పడకల ఆసుపత్రుని మన మండల కేంద్రానికి మంజూరు చేయించారని హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా మండల ప్రజలు కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు అనుబంధ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని జిల్లాలోని మహిళా ఉద్యోగులకు క్రీడలు..

**-జిల్లాలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు అందరూ తప్పకుండా పాల్గొనాలి.**

**ములుగు జిల్లా సంక్షేమాధికారి కె శిరీష.**

అక్షర విజేత ములుగు ప్రతినిధి:



మార్చి 8 వ తారీఖున అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్. ప్రత్యేక అనుమతితో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో మన జిల్లాలోని అన్ని శాఖల్లో పని చేస్తున్న మహిళా సిబ్బందికి మార్చి 5, 6 వ తేదీల్లో ఉదయం 10:00 గం. ల నుండి సాయంత్రం 05.00 గం. ల వరకు మహిళా క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమాధికారి శిరీష తెలిపారు. జిల్లా కేంద్రం లోని గిరిజన భవన్ లో నిర్వహించే ఈ క్రీడలలో భాగంగా షటిల్, టెన్నికాయిట్, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్, స్కిప్పింగ్, అంత్యాక్షరి, క్యారమ్స్, చెస్, సింగింగ్ వంటి వివిధ ఇండోర్ మరియు ఔట్ డోర్ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.కావున ములుగు జిల్లాలోని వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులందరూ ఈ క్రీడల్లో అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని ఇట్టి క్రీడా కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

# ఇద్దరు వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు కోర్టులో హాజరు




అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టులో చికెన్ సెంటర్ లో పనిచేస్తున్న వనం ఉప్పలయ్యను ఫిబ్రవరి 28 వ తేదీన కొండగట్టుకు చెందిన పంజాల మల్లేశం మరియు పంజాల మహేష్ అనే ఇద్దరు వ్యక్తులు కులం పేరుతో దూషించి,కొట్టి గాయపరిచినారని ఫిర్యాదు చేయగా అట్టి పిర్యాదు మేరకు పంజాల మల్లేశం మరియు పంజాల మహేష్ వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి పంజాల మల్లేశం మరియు పంజాల మహేష్ లను సోమవారం అరెస్ట్ చేసి,కోర్టు లో హాజరు పరిచినట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

# కబ్జాల నాగరాజు..నీ అక్రమాల లెక్క తేలుస్తాం








**-ఆటో డ్రైవర్ వి నీకు ఇన్ని కోట్లు ఎలా వచ్చాయి.నీ కబ్జాలు, దందా వల్లనే బీఆర్ఎస్ పతనం అయింది.**

**-అధికార మదంతో మాపై తప్పుడు కేసులు పెట్టలేదా..?**

**-బీఆర్ఎస్ నేత పగడాల నాగరాజు పైకాంగ్రెస్ నేతలు ముస్తాఫా, మిక్కిలినేని నరేంద్ర ఫైర్.**

అక్షర విజేత ఖమ్మం:

కబ్జాల నాగరాజు నీ అక్రమాల లెక్క తేలుస్తాం. నీ భూకబ్జాల గుట్టు విప్పుతాం. కేవలం ఆటో డ్రైవర్గా జీవనం ప్రారంభించిన నీవు వందల కోట్లలో ఎలాసంపాదించగలిగావు. చెమటోడ్చావా..? రెక్కలు ముక్కలు చేసుకుని సంపాదించావా? ఏం పని చేసి సాధించావు..? నీ కబ్జాలు నీ భూ దందాల వలనే కదా బి.ఆర్.ఎస్ పార్టీ పతనమైంది... ఆనాడు అధికారం ఉందన్న మదంతో మాపై తప్పుడు కేసులు పెట్టలేదా...? మాపై పిడి యాక్ట్ పెట్టి... రౌడీషీట్లు పెట్టించి... మమ్మల్ని జైల్లోకి పంపలేదా...? అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముస్తఫా మిక్కిలి నరేంద్ర బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు పై ధ్వజమెత్తారు. సోమవారం సాయంత్రం ఖమ్మం కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు టిఆర్ఎస్ నేత పగడాల నాగరాజు పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ముఖ్యంగా బీఆర్ఎస్ అధికారంలో ఉన్న 10 సంవత్సరాలలో కబ్జాలకు కేరఫ్ గా నాగరాజు జీవనాన్ని కొనసాగించారు అన్న విషయం నగర ప్రజలకు తెలుసు అని అన్నారు. గట్టయ్య సెంటర్లో 500 గజాల స్థలం ఆక్రమించి 57వ డివిజన్లో ఏడు కోట్ల విలువ చేసి అపార్ట్మెంట్ నిర్మాణం చేపట్టి పంచాయతీ కోసం వచ్చిన ఓ పబ్లిక్ స్కూల్ కు చెందిన వ్యక్తి వద్ద నుండి 1000 గజాలు కాజేసిన చరిత్ర నీది. ఎన్ ఎస్ పీ శివాలయం నిర్మాణం పేరుతో రూ. 70 లక్షలు వసూలు చేసి అన్యాయంగా సంపాదించిన హీనమైన జీవితం నీదనే విషయం కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఓ వ్యక్తి నుండి అన్యాయంగా రూ. 60 లక్షలు విలువ చేసే భూమిని కాజేసి నేటికీ వారిని న్యాయస్థానాల వరకు తిరిగేలా చేసావు. అధికారంలో ఉన్నప్పుడు రాజయోగాలు అనుభవించి అన్యాయంగా మాపై డివిజన్లో తిరిగినా తప్పుడు కేసులు పెట్టించి నిర్బంధాల గురి చేసి పైశాచిక ఆనందం పొందావని విమర్శించారు. తనపై 26 తప్పుడు కేసులు, తన సతీమణి పై 7 తప్పుడు కేసులు పెట్టించావని గుర్తు చేశారు. ఇకనైనా చౌకబారు విమర్శలు మానుకోకపోతే తగిన బుద్ధి చెబుతాం నీ అక్రమాల గుట్టు విప్పి ప్రజల ముందు ఉంచుతాం. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ నిన్ను కబ్జా కోరుగా గుర్తించి కేసులు నమోదు చేసి జైలుకు పంపింది. ఈ విషయం జిల్లా ప్రజలకు రాష్ట్ర ప్రజలకు తెలుసు అని విమర్శించారు.సాక్షాత్తు ఆ శ్రీరామచంద్రుడు భూమిని కాజేసి కటకటాల పాలైన హీనమైన చరిత్ర నీది అని విమర్శించారు.నేను కబ్జా కానీ, భూ దందా కానీ, ఒక్కరి వద్ద పంచాయతీ చేసి ఒక్క రూపాయి తీసుకున్నా అని నిరూపిస్తే రాజీనామా చేయడానికి సిద్ధం అని కాంగ్రెస్ నేత ముస్తఫా సవాల్ విసిరారు.ఉద్యోగం కోసం డబ్బులు తీసుకున్న అంటున్నాడు, ఖాళీగా తిరుగుతుంటే తనకు ఉద్యోగం ఇప్పించే ప్రయత్నం చేశా, కుదరక తన డబ్బులు తనకు ఇచ్చేశా అని సమాధానం ఇచ్చారు.రాంబాయి అనే మహిళ ఇంటి విషయం గతంలోనే ప్రెస్ క్లబ్ లో మేము ప్రెస్ మీట్ పెట్టాం, వాస్తవాన్ని వివరించామని తెలిపారు.పగడాల నాగరాజు అపార్ట్మెంట్ విషయంలో సీరియస్ గా పని చేస్తుంటే దానిని తప్పుదోవ పట్టించేందుకు నా మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని ఆరోపించారు. నేను కారులో తిరుగుతుంటే నువ్వు ఆటో తొలుతున్నావ్, నా ఇంటికి వచ్చి రెండు వేలు తీసుకుంది నువ్వు కాదా అని గుర్తు చేశారు.సుపారి డబ్బులు తీసుకుని హత్యలు చేసింది నువ్వు, నన్ను రౌడీ షీటర్ అంటావా..? అని ప్రశ్నించారు. ప్రజలు నిన్ను ఎందుకు ఓడిపించారు, నన్ను ఎందుకు గెలిపించారో గుర్తుంచుకో అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొప్పెర ఉపేందర్ 57 డివిజన్ చెందిన నాగరాజు బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి గైర్హాజరవుతున్న అధికారులు







అక్షర విజేత ఎర్రుపాలెం:

ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రజావాణి కార్యక్రమానికి అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుపై ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఎర్రుపాలెం మండల కేంద్రమైన ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు గైర్హాజరవ్వటం,కొందరు వచ్చి సంతకాలు పెట్టి దర్జాగా బయటకు వెళ్తున్నారు. కీలకమైన ఈ ప్రజావాణి కార్యక్రమాన్నీ మండలంలో ప్రతి సోమవారం ప్రజావాణిని నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాలున్నప్పటికీ, విధి నిర్వహణలో సమయపాలన పాటించ కుండ కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల ప్రజలు అసహనానికి గురవుతున్నారు.ప్రజా సమస్యలను పరిష్కరించుకోవాలంటే దూర ప్రాంతాలకు వెళ్లి రావాలి దానివలన పేద ప్రజల ఆర్థిక పరిస్థితులు భారంగా ఉండకూడదని అన్ని శాఖలను ఒకచోట చేర్చాలనే గొప్ప సంకల్పంతో మండల కేంద్రంలో ప్రజావాణిని ఏర్పాటుచేశారు.దానికి భిన్నంగా అధికారులు డుమ్మా కొట్టడం,ఇష్టాను రీతిగా వచ్చి పోవడం వలన ఫిర్యాదుదారులు గందరగోళానికి గురవుతున్నారు. ప్రజావాణి ప్రారంభించి ఇన్ని నెలలు అయినా ఏ ఒక్క అధికారి తమ విధులను సక్రమంగా నిర్వర్తించట్లేదు,ప్రజా సొమ్ముతో జీతభత్యాలతో పొందుతున్న ప్రభుత్వ అధికారులు ప్రజల వినతులు వినటానికి మీకు ఓపిక లేదా అని ప్రజలు నిలదీస్తున్నారు.ఇప్పటికైనా వివిధ శాఖల అధికారులపై చర్యలు తీసుకోవాలని వారి కేటాయించిన సమయం వరకు వేచి ఉండాలని,బాధితులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# శ్రీరాముని పాదాలు బయటపడిన పురాతన ఆలయాల ఆనవాళ్లు

**-వందల సంవత్సరాల చరిత్ర గలిగిన శ్రీరాముని పాదాలు**

**-నాకు గుడి కట్టించమని భక్తున్ని కలలో కోరుతున్న శ్రీరాముడు**



అక్షర విజేత తిరుమలాయపాలెం

జిల్లా లోని తిరుమలయపాలెం మండలం పిండిప్రోలు గ్రామం శివారు ప్రాంతం వీర కాశీపట్నం ప్రాంతంలో మరో పురాతన ఆలయ ఆనమాలు తెలుగులోకి వచ్చినాయి వందల ఏళ్ల చరిత్ర కలిగినటువంటి శ్రీరాముని పాదాలుగా గ్రామస్తులు చెప్పుకుంటున్నారు ఇదే ప్రాంతానికి సంబంధించిన దేవుని గుట్ట పైన కూడా ఇలాంటి శ్రీరాముని పాదాలు ఆనమాలు ఉన్నట్టుగా గ్రామస్తులు చెప్తున్నారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన త్రేతా యుగం నాటి శ్రీరాముని పాదాలు మన తిరుమలాయపాలెం మండలంలో ఉండటం అదృష్టంగా భావిస్తున్నామని చెప్తున్నారు. ఈ పాదాలను ఆధారం చేసుకొని చూస్తే త్రేతాయుగం నాటి శ్రీరాముని పాదాలుగా చెప్తున్నాయి. పిండిప్రోలు శివారు ప్రాంతంలోనే మూడు ప్రాంతాలలో ఇలాంటి పాదాల ఉండటం ఒక వింత ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఒకటి పిండిప్రోలు గుట్టపైన రెండవది వీర కాశీపట్నం ప్రాంతం మూడవది తెట్టెల పాడు ప్రాంతం లో నరసింహా స్వామి దేవాలయం లో కనిపించడం ఒకింత ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. గత చరిత్రను పురావస్తు శాఖ వారు పరిశీలిస్తే వీటి పూర్తి ఆధారాలు లభిస్తాయని ఇక్కడ ప్రజలు చెప్తున్నారు. ఇక్కడ ఉన్న ఆధారాలను పాదాలను చూసి ఇక్కడ ప్రజలు రకరకాల కథలు చెప్పుకుంటున్నారు మేము ఇక్కడ చిన్నప్పుడు పెద్ద బండ ఉండేదని ఈ బండపై మేము పశువుల కాయడానికి వచ్చినప్పుడు ఈ పాదాలు ఉండేవని మేము ఏ తినుబండరాలు తెచ్చుకున్నా గాని రాముని పాదాలకు సమర్పించిన తర్వాతనే మేము తినేవారిమని ఇక్కడి గ్రామస్తులు తెలియపరుస్తున్నారు. ఇక్కడ నుండి కూతవేటు దూరంలో ఉన్నటువంటి జల్లేపల్లి గుట్టలు మనకు చారిత్రక కట్టడాలను చూస్తూనే ఉన్నాయని వాటిని ఆధారం చేసుకొని ఇక్కడ శ్వేతాయుగం నాటి శ్రీరాముడి నడియాడిన ప్రాంతంగా చెప్పుకోవచ్చు. ఇక్కడ గ్రామస్తులు అంటున్నారు. ఖమ్మం జిల్లా చరిత్ర పుటలలో శ్రీరాముడు నడియాడిన ప్రాంతాలుగా ఉన్నాయని చెప్పకనే చెప్పవచ్చు. ఆ కోవకు చెందినవే ఈ పాదాలు కావడం విశేషం. ఇక్కడి గ్రామ ప్రజలు చెప్తున్నారు. మరోవైపు కాకతీయుల కాలం నాటి ఆలయాలు మన ఖమ్మం జిల్లాలో ఇప్పటికి చాలా ఉన్నాయి. కొన్ని కనుమరుగైనాయి. మరలా ఇప్పుడు వెలుగులోకి వస్తున్నాయి. మొన్నటికి మొన్న కొక్కిరేణి గ్రామం లో గుట్టపై ఉన్నటువంటి పురాతన ఆలయం ఒకటి వెలుగులోకి రానే వచ్చింది. అక్కడ కూడా ఇలాంటి ఆనవాళ్లు కళ్ళకు స్పష్టంగా కనిపిస్తున్నాయి వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఇలాంటి చారిత్రక కట్టడాలు మన తిరుమలాయపాలెం మండలంలో ఉండటం విశేషం అదృష్టంగా భావివిస్తు ఇప్పటికైనా పురావస్తు శాఖ వారు వీటిపై దృష్టి సారించి వెలుగులోకి తీసుకొచ్చి పుననిర్మిస్తే చరిత్రలో సజీవంగా నిలిచిపోతుందని చెప్పగానే మడికంటి భూషయ్య స్పందించి ఏదేమైనా శ్రీరాముని పాదాల ను పాదాల వద్ద మేము గుడి నిర్మించి తీరుతామని పిండిప్రోలు గ్రామానికి చెందిన ఒక రైతు మడి కంటే భూషయ్య అనే రైతు ముందుకు వచ్చి సోమవారం ఆ ప్రాంతాన్ని అంతా శుభ్రపరచడం జరిగింది. త్వరలో ఇక్కడ గ్రామ పెద్దల సహాయాలతో గుడి నిర్మించి తీరుతామని చెప్తున్నారు ఈ కార్యక్రమంలో శ్రీరాముని గుడి నిర్మాణ వ్యవస్థాపకులు మడి కంటి భూషయ్య, యాదవ సంఘం గ్రామ అధ్యక్షుడు దొడ్డ గురవయ్య, బండి వీరయ్య, రామన బోయిన రవి, చామకూరి సత్యం, మీగడ సురేష్, పూజల సహదేవ, చామకూరి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.





# అఖిలపక్ష రైతు సంఘాలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ , ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్





**అక్షర విజేత ఖమ్మం :**

రైతులు పండించిన మిర్చి పంటకి గిట్టుబాటు ధర లేక అవస్థలు పడుతున్న రైతన్నకి ధైర్యాన్ని ఇవ్వడానికి నేడు ఖమ్మం జిల్లాలో అఖిలపక్ష రైతు సంఘాలు ఏర్పాటు చేసిన రైతులు ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్సీ , ఖమ్మం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ , రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, బొమ్మెర రామ్మూర్తి , వీరు నాయక్ తో కలిసి రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతు ధర్నాలో పాల్గొన్నారు. మిర్చి రైతులకు న్యాయం చేయాలని కోరుతూ, ఖమ్మంలో మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ , ఖమ్మం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మాట్లాడుతూ మిర్చి రైతులకు సరైన మద్దతు ధర లభించేందుకు కృషి చేయాలని, క్వింటాల్‌కు రూ. 25,000 మద్దతు ధర ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సమస్యలపై సమగ్రంగా పరిశీలించేందుకు ప్రత్యేక కమిటీను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే, మిర్చి రైతుల తరపున భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ పోరాటం చేస్తుందని మ్మెల్సీ , ఖమ్మం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ స్పష్టం చేశారు. రైతుల శ్రేయస్సు కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, ఈ డిమాండ్లను నెరవేర్చే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ ధర్నాలో బీఆర్ఎస్‌తో పాటు వివిధ రాజకీయ పార్టీల నేతలు, రైతు సంఘాల ప్రతినిధులు, మిర్చి రైతులు పాల్గొన్నారు. మిర్చి రైతుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ , సిపిఎం , బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, రైతులు %ఉ% రైతు అనుబంధ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు, విద్యార్థులు సకాలంలో హాజరు కావాలి.





**-పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయాలి.**

**-పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు.**

**-ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమావేశమై పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి నెల 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఇంటర్ పరీక్షలకు 3793 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసర మైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారుల కు సూచించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేర్చాలన్నారు. పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని హితవు పలికారు. ఎలాంటి లోటుపాట్లను తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, తగిన సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటు లో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనెలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను ఎగ్జామ్ సెంటర్లలో నియమిస్తూ, ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించి, కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి చంద్రకళ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సంజీవిని ఆశ్రమంలో శ్రీ ఆదర్శవాణి విద్యా సంస్థల చైర్మన్ పెళ్లి రోజు వేడుకలు

**అక్షర విజేత నల్లబెల్లి**

నర్సంపేట లోని సంజీవిని ఆశ్రమంలో శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగనబోయిన సుభద్రా రవి గార్ల పెళ్లిరోజును జరుపుకున్నారు ఆశ్రమంలోని విద్యార్థిని విద్యార్థులకు పండ్లు మరియు రైస్ బ్యాగులతో పాటు ఫ్యాను లను అందజేశారు శ్రీ ఆదర్శవాణి విద్యా సంస్థల చైర్మన్ నాగనబోయిన రవి గారు విద్యార్థిని విద్యార్థులతో నా పెళ్లి రోజు వేడుకలు ఆశ్రమంలోని విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం నాకు చాలా సంతోషంగా ఉందని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు నా చిన్ననాటి కాలం నుండి నేను కూడా ఒక పేదింటి నుండి వచ్చిన వాడినని అని స్వయంకృషితో చాలా కష్టపడి ఈ స్థాయిలో ఉన్నానని మీరు కూడా బాగా చదివి తల్లిదండ్రులకు మరియు గురువులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులతో ముచ్చటించారు అలాగే విద్యార్థులు బాబా సాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని దేశ విదేశాలలో




మహనీయులుగా పేరుపొందిన ప్రతి ఒక్కరు నిరుపేద కుటుంబం నుంచే వచ్చారని విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కవిత బిక్షపతి మరియు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ప్రారంభోత్సవ కార్యక్రమానికి బండి సంజయ్ కి ఆహ్వానం



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

మల్యాల మండలంలో పలు కేంద్రం నుంచి మంజూరైన అభివృద్ధి పనులకు 1కోటి 2 లక్షల పనులలో భాగంగా దాదాపుగా 90 లక్షల పనులు పూర్తయినందున ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ ను సోమవారం మండల బిజెపి నాయకులు ఆయన క్యాంప్ ఆఫీసులో కలిసి ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా కోరగా 7 తేదీ శుక్రవారం వస్తానని తెలిపారు.మండలానికి హైమాక్స్ లైట్లు,కుల సంఘ భవనాలకు,ఈజీఎస్ సీసీ రోడ్డు మరియు డ్రైనేజ్ కొత్త పనుల కోసం ప్రతిపాదనలు కోసం వినతి పత్రం ఇవ్వగా సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం,ఓబీసీ జిల్లా మోర్చా ఉపాధ్యక్షుడు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్,మాజీ ఎంపీటీసీ సంఘని రవి,నక్క ఆనందం,బొడిగె సురేష్,పొనుగంటి గౌతం,పొన్నం సాయికుమార్,కటకం హర్షవర్ధన్, జవ్వాజి రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## సెల్లార్ల పై అక్రమ నిర్మాణాలు నిర్మిస్తే కార్యదర్శికి పట్టదా..

## -సమస్యలు సుడిగుండంలో నేలకొండపల్లి మండల కేంద్రం..?

## -పేరుకే మండల కేంద్రం...? సమస్యల పరిష్కారానికి చొరవచూపని పంచాయతీ కార్యదర్శి..!




**అక్షర విజేత నేలకొండపల్లి**

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలంలో రహదారికి ఇరువైపులా ఫుట్పాత్ ల పై ఉన్న ఒక్కొక్క షాప్ కి నెలకి నాలుగు వేలు వసూలు చేస్తున్న షాపు యజమాన్యాలు నేలకొండపల్లి మండలం నుండి ఒకవైపు కోదాడ వెళ్లే రహదారి మరొకవైపు కూసుమంచి వెళ్లే రహదారి ఖమ్మం వైపు వెళ్లే రహదారికి ఇరువైపులా షాపు యజమాన్యాలు ఎటువంటి అనుమతులు లేకుండా వారి షాపు ముందు ఏదైనా తాత్కాలిక షాపులు నిర్మించుకొంటే వారి వద్ద నుండి షాపు యజమానులు నెలకు మూడు నాలుగు వేలు వసూలు చేస్తూ గ్రామ పంచాయతీకి రావాల్సిన లక్షల రూపాయల ఆదాయనికి గండికొడుతున్నారు.. గ్రామపంచాయతీ కార్యదర్శి గాని మండల అధికారులు గాని ఈ విషయంపై స్పందించకపోవడం చర్చనీయంగా మారింది. గతంలో ఆ ప్రాంతంలో యాక్సిడెంట్ తో ఒకరిద్దరు మరణించడం కూడా జరిగింది రోడ్లకు ఇరువైపులా షాపులు నిర్మించడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులతో పాటు ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని ప్రజలు ఆందోళన పడుతున్నారు....

## అత్యంత వైభవంగా ముగిసిన మహాలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన





**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

మల్యాల మండలం నూకపెల్లి గ్రామంలో వేద పండితులు నర్సయ్య వకుళాభరణం ఆద్వర్యం లో సోమవారం శ్రీ మహాలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. మార్చి 1వ తేదీ శనివారం 3 వ తేది నుండి మూడవ తేదీ సోమవారం వరకు ప్రతిష్టాపన కార్యక్రమాలు అత్యంత వైభవంగా కమిటీ చైర్మన్ వొలపు గంగాధర్ మాజీ సర్పంచ్ నూకపల్లి ఆద్వర్యంలో నిర్వహించారు. ప్రతిష్టాపన ముగింపు కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజలు మరియు అన్నప్రసాదం వితరణ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి సేవలో పాల్గొన్నారు.నాయకులు మాజీ జడ్పీటీసీ లక్షణ్ మారంపల్లి,రమేష్ పటేల్ వంగల,శ్రీనివాస్ గౌడ్,నూకపల్లి సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్ రావు,రాజలింగు చెలిమల, భూమేష్ చెలిమల,వోల్లాల చిన్న నర్సయ్య , గంగమల్లు వోలపు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యాసంగి పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలి

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

-యాసంగి సాగు నీటి సరఫరా, గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు, ప్లాస్టిక్ ఫ్రీ, తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్.





**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

యాసంగి పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి యాసంగి పంటలకు సాగునీటి సరఫరా, గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు, ప్లాస్టిక్ ఫ్రీ, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో

కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ యాసంగి పంటల సంరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిజర్వాయర్ల నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను సమర్థవంతంగా వినియోగించాలని అన్నారు. గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు చేస్తూ పిల్లలకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని అన్నారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకొని రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవే క్షించాలని, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# గోల్ -బోడ్క తండానే గ్రామ పంచాయతీగా కొనసాగించాలి



**అక్షర విజేత నర్సింహులపేట**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్లో పేర్కొన్న గోల్-బొడ్క తండానే గ్రామ పంచాయతీగా కొనసాగించాలని సోమవారం రోజున మహబూబాబాద్ జిల్లా,నర్సింహుల పేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు గోల్ -బొడ్కా తండ పరిధిలోని 1)చర్ల తండా 2) ధూప్య తండా 3) గోల్ తండా 4) ధన్ సింగ్ తండా 5) పూసల తండా 6) బోడ్క తండా వాసులు ధర్నా నిర్వహించారు, అనంతరం తండావాసులు మాట్లాడుతూ గత తెలంగాణ ప్రభుత్వం 2018 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఆదివాసి గూడాలను బంజారా తండాలను,ప్రత్యేక శాసనసభ సమావేశాలలో కొత్త గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. 2018 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం చాప్టర్ 1, సెక్షన్ 3, సబ్ సెక్షన్ (1) ప్రకారం అనుసూచి -8లో నిర్దిష్టపరిచిన తండాలగు, 1)బొడ్క తండా, 2) చర్ల తండా,3) ధూప్య తండా 4) ధన్ సింగ్ తండా 5) గోల్ తండా 6) పూసల తండాలను కలిపి గోల్ -బొడ్క తండా గ్రామపంచాయతీగా రాష్ట్ర ప్రభుత్వం గెజిట్లో పేర్కొన్నది. 2018 జనవరి 25వ తారీకు జరిగిన స్థానిక సంస్థలఎన్నికలలో సర్పంచ్ పదవి (మహిళా రిజర్వుడ్ స్థానం కావడంతో) విజయం సాధించిన సభ్యులచే ఫిబ్రవరి 2 నుండి కొత్త గ్రామపంచాయతీగా పాలన కొనసాగిస్తూ వచ్చింది, తదనంతర కాలంలో కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీలకు పక్క కొత్త భవనాలు నిర్మించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిధులు మంజూరు చేయగా గోల్-బొడ్క తండ గ్రామపంచాయతీకి పంచాయతీ భవనం మంజూరు కాగా ఆ భవనాన్ని మాజీ సర్పంచ్ మహిళా కావడంతో తన భర్త తన రాజకీయ పలుకుబడితో గ్రామపంచాయతీ తీర్మానం లేకుండానే తన ఇష్టా రీతిలో గ్రామపంచాయతీ పరిధిలోని దన్ సింగ్ తండాలో నిర్మించ తలపెట్టి, తన స్వలాభం కోసం గోల్-బొడ్కతండ గ్రామపంచాయతీ పేరు, ధన్ సింగ్ తండ గ్రామపంచాయతీ గా మార్చాలని ప్రయత్నాలు చేస్తున్నాడని ఆరు తండాలకు చెందిన తండావాసులు మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ తీసి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, గోల్-బొడ్క తండా గ్రామపంచాయతీ గానే కొనసాగించాలని, మండల పరిషత్ అభివృద్ధిఅధికారి కిన్నర యాకయ్యకు వినతిపత్రం సమర్పించారు, ఈ కార్యక్రమంలో బి నరేష్, వెంకన్న, బద్రు, దేవి సింగ్, సురేష్, సుమన్, రాంజీ, మంగ్య, వీరన్న మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు


# ఫలించిన దశాబ్దాల కల ముదిగొండ, ఎర్రుపాలెంలో 50 పడకల ఆసుపత్రులు మంజూరు

**అక్షర విజేత ముదిగొండ :**

22 కోట్ల వ్యయంతో ఆసుపత్రి నిర్మాణం ఒక్కో ఆసుపత్రికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 22 కోట్లు ఖర్చు చేయనుంది.అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి %-% చిన్నపిల్లల అనారోగ్యం, ఎముకల సమస్యలు, మహిళల ఆరోగ్య సమస్యలకు నిపుణులైన వైద్యుల సేవలు అందుబాటులోకి రానున్నాయి.దశాబ్దాల సమస్యకు శాశ్వత పరిష్కారం %-% ఖమ్మం లేదా విజయవాడకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానికంగా మెరుగైన వైద్య సేవలు లభించనున్నాయి.భట్టి విక్రమార్క కృషి ఫలితం మధిర ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లూ ప్రజా ప్రభుత్వంలో శరవేగంగా అనుమతులు సాధించారు. ప్రజా ప్రభుత్వ వైద్య విప్లవం ఉచిత వైద్యం, ఆధునిక భవనం, ఆసుపత్రిలోనే భోజన-వసతి సదుపాయాలు అందించనున్న ప్రభుత్వం.పీపుల్స్ మార్చ్ ద్వారా ప్రజా అవసరాలపై దృష్టి %-% మధిర నియోజకవర్గ పల్లెల్లో పాదయాత్ర చేసి, ఆరోగ్య సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారం క్రమంగా అమలు చేస్తున్న భట్టి విక్రమార్క. లక్షలాది పేద, మధ్య తరగతి ప్రజలకు ఉపశమనం ప్రభుత్వ తాజా నిర్ణయంతో



వేల కుటుంబాలకు సకాలంలో నాణ్యమైన వైద్యం అందుబాటులోకి రానుంది. భవిష్యత్ ఆరోగ్య భద్రతకు



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Health, Medical and Family Welfare Department - Establishment of (50) bedded Community Health Centre at Yerrupalem, Khammam district - Administrative Sanction - Accorded - Orders- Issued.

HEALTH, MEDICAL & FAMILY WELFARE (I) DEPARTMENT

G.O.Rt.No.64 Dated:24.02.2025.

Read:-

From the Commissioner, T.V.V.P., Lr. Rc.No.634/PLG-III/2024, Dated: 03.12.2024.

***

ORDER:

In the reference read above, the Commissioner, Telangana Vaidya Vidhana Parishad, Hyderabad proposed to establish a (50) bedded Community Health Centre at Yerrupalem, Khammam district, with a non recurring expenditure of Rs.22.00 crore towards civil works and equipment under the Head of Account "2210-01-110-25-36-310-312 Assistance to TVVP" for upgradation of hospital.

2. After examination of the matter, Government hereby accords administrative sanction for Rs.22.00 crore for establishment of (50) bedded Community Health Centre at Yerrupalem, Khammam district towards non-recurring expenditure (civil works and equipment).

3. The expenditure shall be met from Head of Account "2210-01-110-25-36-310-312" Assistance to TVVP" for upgradation of hospital.

4. The Commissioner, Telangana Vaidhya Vidhana Parishad, Hyderabad shall take action in the matter accordingly.

5. This order is issued with the concurrence of Finance (EBS.V) Department vide their U.O.No.2861324/290/A2/EBS.V M&H/2024,dt:10.12.2024.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

Dr.CHRISTINA Z.CHONGTHU
SECRETARY TO GOVERNMENT

To
The Commissioner, Telangana Vaidya Vidhana Parishad, Hyderabad
The Managing Director, Telangana State Medical Services & Infrastructure Development Corporation, Hyderabad.

Copy to:
P.S. to Joint Secretary to C.M.
PA to Min (HM&FW)
Ps to Secy (HM&FW)
The District Collector, Khammam district.
The Accountant General, Telangana, Hyderabad.
The District Treasury Officer, Khammam district.
The Finance (EBS.V) Department.
Sf/sc

//FORWARDED::BY ORDER//

M.Bikshapathi
SECTION OFFICER

బలమైన అడుగు %-% కరోనా వంటి మహమ్మారులను ఎదుర్కొనేంతటి స్థాయిలో వైద్య సేవలు అభివృద్ధి చేయడం.

# 17వ వార్డు చింతలచెరువు ప్రాంత ప్రజానీకానికి శుభవార్తలి






## -మాజీ కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

సూర్యాపేట పట్టణం 17వ వార్డు చింతలచెరువు నందుగల శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం యొక్క అభివృద్ధి విస్తరణ పనులను నేడు ప్రారంభించడం జరిగింది.. ఎన్నో ఏళ్లుగా ప్రజలందరూ ఆకాంక్షిస్తున్నట్టు ఆంజనేయ దేవాలయ ప్రాంత విస్తరణకు సంబంధించి గుడి వెనుక భాగంలో గల 65 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన స్థలాన్ని దాతలు మరియు ప్రజల చందాల తోటి స్థలాన్ని ఖరీదు చేసి తదనంతరం దేవాలయ ప్రహరీ గోడ నిర్మాణానికి నేడు ముగ్గు పోసే శుభ కార్యక్రమాన్ని ప్రజలందరి సమక్షంలో నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో వార్డు తాజా మాజీ కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్,గుడి ధర్మకర్త బాల్త కుమారస్వామి, మాజీ కౌన్సిలర్స్ బైరబోయిన శ్రీనివాస్,కరుణాకర్,గుడి కమిటీ పెద్దలు బోనగిరి నరసయ్య ,వార్డు పెద్దలు భైరబోయిన జోగయ్య, ఐతగోనీ సైదులు, శిరంశెట్టి సైదులు, రేగట్టి లింగయ్య, రేగట్టి సైదులు(ఆటో),రేగటి శంకరయ్య, రేగటి సైదులు(ఫైనాన్స్), కొడదల బిక్షం, అల్వాల యాదయ్య, కోడిదల వీరయ్య, రేగట్టి రమేష్ , కుంచెం సురేష్, శివరాత్రి శంకర్ , కుంచెం నరేష్ , బైరబోయిన రాజు, కల్పగిరి రాంబాబు మరియు తదితరులు పెద్దలు యువకులు పాల్గొనడం జరిగింది.



# గుట్టలను సైతం పెగల తీస్తున్న మట్టి డాన్లు..






## -సరిహద్దు గుట్టలు అధికారులకు తెలవదంట మైనింగ్ ఏడి సామనాథ్...?

## -ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతుంటే అధికారులు ఏం చేస్తున్నట్టు...?

## - ప్రజావాణిలో కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త

**అక్షర విజేత నేలకొండపల్లి**

నేలకొండపల్లి మండలం రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దులో ఉన్న అప్పలనరసిపురం, కట్టు కాసారం ప్రాంతంలో పెద్ద పెద్ద గుట్టలు ఉన్నాయి ఆ గుట్టలో మట్టిని విపరీతంగా మట్టి మాఫియా డాన్లు ఎవరిని లెక్క చేయకుండా మట్టిని తరలిస్తున్నారు అయినా ప్రభుత్వం అధికారులు కాపాడవలసింది పోయి నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు వ్యవరిస్తున్నారు. ఆదివారం అదునుగా చూసుకోని కట్టుకాసారం అప్పలన ర్సింపురం, గుట్టలను ఇష్టారాజ్యంగా ప్రభుత్వ ఆదాయాన్ని మట్టి మాఫియా డాన్లు గండి కొడుతున్నారు... రాయల్టీ కట్టకుండా మట్టిని తరలిస్తున్నారు. ప్రభుత్వానికి ఆదాయానికి తీరని నష్టం కలుగుతున్న అధికారులు మాత్రం నిమ్మక నీరేత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు కళ్ళ ముందు బండి పోతున్న ఏ అధికారి కూడా ట్రిప్పర్లు ట్రాక్టర్లు ఆపి ప్రశ్నించలేక పోతున్నారు. ఇదే విషయం మీడియా ప్రశ్నిస్తే ఈ బండ్లు ఆపే అధికారం ఎవరికి లేదు మా వెనుక మంత్రులు ఉన్నారు అంటున్నారు. అదే కాకుండా నేలకొండపల్లి ప్రాంతం నుంచి ఖమ్మం నుండి కోదాడ వరకు విస్తృతమైన హైవే రోడ్లు రావడం జరిగింది. కానీ ఆ కాంట్రాక్టర్లు ఎవరు కూడా రాయల్టీ లేకుండా ఏజెంట్ల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం రాకుండా ప్రభుత్వ కాంట్రాక్టర్లే దళారులు ఏజెంట్లు ఇష్ట రాజ్యంగా వ్యవరిస్తున్నారు .అదేమంటే మీ గ్రామాల అభివృద్ధి కోసం మేము రోడ్డు వేస్తున్నాము అని కాంట్రాక్టు సమాధానం ఒకపక్క లాబర్జితం పొందుతూనే మట్టి బిల్లులు కాజేస్తూనే ఉన్నారు... ఇదేమిటి అని అడుగుతే ఈ రోడ్ల వెనుక పెద్దవారు ఉన్నారు. మేము బినామీ అని చెప్తున్నారు.. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇదే తంతు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇదే తంతు ఇప్పటికి బీ. ఆర్.ఎస్. హావా కొనసాగు తోంది. ఉన్నది ప్రభుత్వాలు ఎన్ని మారిన మట్టి తవ్వకాలు మాత్రము ఆగటం లేదు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కడా కూడా మట్టి ఇసుక దందాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఒకపక్క హెచ్చరిక చేస్తున్న ఈ అధికారులు పట్టనట్టుగనే వ్యవహరిస్తున్నారు. మరోపక్క నేలకొండపల్లి ప్రాంతంలో అక్రమ వెంచర్లు చేస్తూ గవర్నమెంట్ రోడ్ల పేరుతో ఈ మధ్య దందా కొనసాగిస్తున్నారు. ఇంత జరుగుతుందని మైనింగ్ ఏ డి సాయినాధుని వివరణ కోరగా, నేలకొండపల్లి మండలంలో పర్మిషన్ ఎవరికన్నా ఇచ్చారని అడగగా ఆయన సమాధానం దాటవేస్తూ అక్కడ గుట్టలు ఎక్కడ ఉన్నాయో నాకు తెలియదు రికార్డ్లో చూసి చెప్పాలి అని సమాధానం చెప్పారు. అధికారులకే గుట్టలు తెలియకపోతే ఆ మట్టి పరిస్థితి ఏమిటి అని విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి నేలకొండపల్లికి మండలానికి చెందిన సామాజిక కార్యకర్త ఈరోజు ప్రజావాణిలో కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం కూడా జరిగింది.కలెక్టర్ న దీనిపై స్పందించి చర్యలు తీసుకుంటారని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# గల్లి గల్లి... ఇల్లు ఇల్లు లితిరిగి అడుక్కుతింటూ.

**-ఇటుక బట్టీల్లో శ్రమిస్తూ...**
**ఎంగిలి మెతుకులు తింటూ....**
**చిద్రమవుతున్న బాల్యం....**
**నమ్మకున్నా...**
**నమ్మలేకున్నా... నమ్మాలని లేకున్నా...**
**నమ్మశక్యం కాకున్నా...అమ్మతోడు...**
**-అవును నిజం... పసిప్రాయంలోనే**
**పడరాని పాట్లు పడుతున్న పచ్చి నిజం**
**-సాక్షాత్తు...వారు ఈ దేశపు బావి**
**భారత పౌరులు...**
**-(చితికి పోతూ... చిక్కి శల్యం**
**అవుతున్న బాల్యం గురించి**
**వీడియోలు... వార్తలు...**
**సంఘటనలు...**
**- చూసి, విని, చదివిన మదిలో**
**స్పందనకు అక్షర రూపం)**
**-గోల్డ్ మెడలిస్ట్.. సీనియర్ జర్నలిస్ట్..**
**-రాష్ట్ర ఉత్తమ జర్నలిస్టు అవార్డు**
**గ్రహీత...**
**-డాక్టర్ కృష్ణ బంటు..!**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

కవి... రచయిత... ఆర్థిక... రాజకీయ... సామాజిక విశ్లేషకులు..బాల్యం.... ఎవరికైనా ఓ గొప్ప వరం...

బాల్యం.మధురానుభూతులను మిగిల్చే జీవన పయనం.

బాల్యం...మానవ జీవితంలో మరోసారి తిరిగిరాని మధురమైన జ్ఞాపకం.బాల్యం... అభం శుభం తెలియకుండా సంతోషంగా గడిపే అనుభూతుల ఆదరువు.

బాల్యం... అభం శుభం తెలియని దశలో అల్లరి చిల్లరిగా స్నేహితులతో సరదాగా గడిపిన జ్ఞాపకాల పొత్తిలి.

ఇటుక బట్టీలో కూలిగా ఇటుకలను మోస్తూ.

అచేతనగా పడి ఉన్న తన తల్లికి కూర కూడా లేని తెల్లని సద్దిఅన్నంలో నీళ్ల పోసి పిసికి ఉప్పు వేసి... తల్లి చేత ముద్దులతో ముద్దలు తినాల్సిన వయసులో... ఆ మాతృమూర్తికే బుక్కెడు బువ్వ పెడుతున్న ఆ పసివాడి వేదన.. రోదన చూస్తే కళ్ళలో నీళ్ల సుడులు.

గుబెల్ మంటున్న గుండెలు. మాటలు రాని మౌనం.

అచేతనంగా దేహం. లికానరాని దైన్యం.

మనసులి

మౌనరోదన...

ఈ దేశపు పాలకులకు విసురుతున్న బాల్యపు శ్రామిక బాణం... ఈ బాలుడులో రగులుతున్న మరో కోణం

ఎవరో రాసిన మాటలకు. ఎవరో పాడిన పాటలకు. ఎవరో నేర్పిన స్టెప్పులకు... నటించే వాడు కాదు హీరో... వాడు సినిమా నటుడే... చిన్నతనంలోనే చెమటలు గక్కుతున్న శ్రమతో తల్లి రుణం తీర్చుకుంటున్న ఈ బాలుడే అసలైన ఈ దేశపు హీరో.

రగిలి ఆకలిని చల్లార్చడానికి...

ఏ మహాతల్లో.

ఏ మహానుభావుడో.

తిని పడేసిన ఎంగిలి కంచంలో మిగిలిన కొంచెం కొంచెం మెతుకులను. అంచెలంచెలుగా...ఆబగా... ఆదుర్దాగా... ముసిరే ఈగలను ఇసురుకుంటూ.

అన్నం మెతుకులను ఏరుకుంటూ

పట్టుమని పదేళ్లు కూడా లేని పసిప్రాయంలో పొట్ట నింపుకోవడానికి దొరికిన చిట్ట చివరి గట్టి ప్రయత్నాన్ని వదలకుండాలి

పేగులను మెలిపెట్టే ఆకలితో...

ఎవరేమీ అనుకున్నా అదరక... బెదరక కడుపు నింపుకుంటున్న ఆ చిన్నారి..

కటిక పేదరికానికి..

లికాలే కడుపుకు.. లినిలువెత్తు సాక్ష్యం...

తూలుతున్న హృదయంతో...

జాలీ చూపులతో... వాలిపోతున్న దేహంతో..ఈ దేశపు ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నిస్తున్న మండుతున్న నిప్పు కనిక.లిఈ బాలిక...!

చదువు లేక... చదువుకోలేక...

చదివించే స్తోమత లేక..14 సంవత్సరాల లోపు నిర్బంధ ప్రాథమిక విద్య చట్టాలు చట్టబండలౌతున్న వేళ.

తట్టుకోలేని ఆకలిని తీర్చుకోవడానికి... నాయకుల భజన చేసి పబ్బం గడుపుకునే భజన విద్యలు నేర్వలేక. ఓర్చుకోలేని లిఆకలి బాధతో అలమటిస్తూ.నేర్చుకోని భజన విద్యను భజంత్రీలుగా మోగిస్తూ.గల్లి గల్లి... ఇల్లు ఇల్లు తిరిగి..ఆకలి పోరాటం చేస్తూ... కన్నీరు అవుతున్న ఆ చిన్నారి..స్వాతంత్ర స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నా. పరాభవంతో మిగిలిపోయిన గరీబుల జీవితానికి మచ్చుతునక... ఈ దేశపు గోదాములలో కోట్ల టన్నుల ఆహారాలు మూలుగుతున్నా... అవినీతి పందికొక్కులు మెక్కడానికే తప్ప..

ఆకలి చావులు సంభవిస్తున్నా ఆదుకునే మానవత్వం కరువైన గొడ్రాలుగా ఈ దేశం మిగిలిపోవడానికి ఈ బాలుని యాచన స్థితి ఒక నిదర్శనంగా ప్రతి వారిని ప్రశ్నిస్తుంది..2023 లెక్కలలిప్రకారం ప్రపంచ జనాభాలో 25.05%,...! 2021 లెక్కల ప్రకారం భారతదేశంలో



25.68 శాతం మంది 14 సంవత్సరాలలోపు బాల బాలికలు ఉన్నారు.లి వీరిలో కనీసం 10 శాతం బాల బాలికలు భారతదేశంలో పౌష్టికార లోపంతో కొందరు బాధపడుతుండగా...అసలు సరిపడా బువ్వే దొరకక కడుపులు ఎండుతూ మండుతున్న జీవితాలు కోకొల్లలు గా ఉన్నాయి.

తినడానికి తిండి లేదు మహాప్రభో అని మొత్తుకుంటున్నా.

తాగలేని... తినలేని...

రాతి విగ్రహాలకు పెరుగన్నం.. దద్దోజనాలు... చక్కెర పొంగలి... పాలనేతి దారలతో స్నానాలు....లిఈ దేశపు పౌష్టిక ఆహార పదార్థాలన్నీ నేలపాలు...దేహాన్ని కప్పుకోవడానికి సరైన వస్త్రాలు లేక చినిగి బట్టలతో...చింకి చాపలతో బతుకులు వెళ్లదీస్తున్న చిన్నారులను గాలికి వదిలి...రంగురాళ్లకు... రంగురంగుల బొమ్మలకు ఖరీదైన పట్టు వస్త్రాలు రంగురంగుల వలువలు... ఏమిటి ఈ దేశ దీన... దైన్య స్థితి...భారతదేశంలో భక్తి ఒక వ్యాపారం... అది అణగారిన వర్గాల పాలిట ఓ శాపం...ఈ దేశంలో కులం..మతం.. దేవుడు పేరున మతం ఏదైనా అన్ని రాజకీయ పార్టీలు ప్రజలను అజ్ఞానం... మూఢనమ్మకాలు... మత పిచ్చిలో ముంచి పరిపాలిస్తున్నాయి... ప్రజలు చైతన్యవంతులై ప్రశ్నించకుండా కులం... మతం... ప్రాంతం... పేరున రెచ్చగొడుతూ చిచ్చు పెడుతున్నాయి...!లికులం పేరున ప్రజలులికొట్టుకు చస్తుంది వాస్తవం లిమతం పేరున మారణ హోమం జరుగుతుందిలివాస్తవం..పేద బాలలను ఆదుకోవడానికి ఏ రాముడు... శ్రీకృష్ణుడు.. ఏ ఏసుక్రీస్తు... ఏ అల్లా.. రాడు... రాలేదు... ఇంత మాత్రమైనా ఈ దేశంలో ప్రజాస్వామ్యం బతికి ఉందంటే... ఈ దేశపు బహుజనులకు కూడు.. గూడు.. అందుతున్నాయంటే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగపు హక్కులే ఈ దేశంలోని పేదలకు దిక్కు. అవునంటారా.. కాదంటారా.






# బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు,రమేష్ ఘనంగా జన్మదిన వేడుకలు

**-ఘనంగా జన్మదిన వేడుకలు**
**-శివాలయంలో ప్రత్యేక పూజలు**
**-జిల్లా ప్రభుత్వ మాత శిశు ఆస్పత్రి లో అల్పాహారం వితరణ**
**-పట్టణ శాఖ ఆధ్వర్యంలో జన్మదిన శుభాకాంక్షలు**

అక్షర విజేత, తాండూరు

తాండూరు పట్టణంలోని బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు, రమేష్ సోమవారం ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కుటుంబల తో కలసి సభ్యులు కలసి కందనెల్లి తాండ శివాలయ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ సందర్భంగా తాండూరు వివిధ మండల బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ మాత శిశు ఆస్పత్రి లో అల్పాహారం వితరణ సేవా కార్యక్రమం నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్ జన్మదిన సందర్భంగా ముఖ్యఅతిథిగా మాజీ జిల్లా కర్ణం ప్రహ్లాద రావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువా కప్పి సన్మానించారు బిజెపి




రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ మాట్లాడుతూ నా జన్మదిన సందర్భంగా కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు సేవ భావంతో అల్పాహార వితరణ పండ్ల వితరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాండూరు బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం జిల్లా కార్యదర్శి బండారం భద్రేశ్వర్ మాజీ కౌన్సిలర్ బాలప్ప పట్టణ ఉపాధ్యక్షులు రామకృష్ణ మంతటి రాజు చెదిరి ప్రకాష్ పట్టణ కార్యదర్శి కావాలి కృష్ణ ఎక్స్ ఆర్మీ ప్రభాకర్ రెడ్డి గారు యాలాల్ మండల్ సీనియర్ నాయకులు సందీప్ మిత్ర బృందం పాల్గొనడం జరిగింది.




## పద్మశాలి రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి



అక్షర విజేత... నారాయణపేట/ మక్తల్

హైదరాబాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఈ నెల 9న జరిగే పద్మశాలి 8వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను ఆంజనేయులు అన్నారు. నారాయణపేట మండలంలోని చిన్నజట్రం గ్రామంలో సోమవారం రాష్ట్ర మహాసభల కరపత్రాలను పద్మశాలి కులస్తుల ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేనేత సొసైటీలకు నిధులు మంజూరు చేయాలని అన్నారు. అర్హులైన చేనేత కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు, ఆసరా పెన్షన్లు, బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు.ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగే రాష్ట్ర మహాసభలకు జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జే. వెంకటస్వామి,కె. రాములు భోగం రఘు, భోగం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రానున్న 10 రోజులు పంటలకు సాగునీరు సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతి కుమారి తెలిపారు.




అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

సోమవారం హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి పంటలకు సమృద్ధిగా సాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, సంక్షేమ హాస్టళ్లలో సౌకర్యాలు పరిశీలన, సింగల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కలక్టర్ సమావేశ మందిరం నుండి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం వ్యవసాయ, విద్యుత్తు, ఇరిగేషన్, ఉద్యాన, శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ వేసవిలో పంటలు ఎండిపోకుండా రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వేసవి కాలంలో పంటలకు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు పరిశీలన చర్యలపై ప్రత్యేక ఫోకస్ పెట్టే ముఖ్యమైన అంశాలపై అధికారులకు సూచించారు. రైతులకు అవసరమైన సహాయాన్ని అందించాలని, ముఖ్యంగా నీటి నిర్వహణ, మోటార్లకు నిరంతర విద్యుత్ సరఫరా వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎండకాలంలో పంటలను రక్షించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. నిరంతర విద్యుత్ సరఫరా కోరకు తీసుకుంటున్న చర్యలను ఆడిగి తెలుసుకున్నారు.

ఈ సమావేశంలో ఇరిగేషన్ సిఈ రమేష్ ఓ, విద్యుత్ శాఖ ఎస్ ఈ ఫ్రాక్లిన్, వ్యవసాయ అధికారి శ్రీధర్ రేడ్డి, ఇరిగేషన్ ఈఈలు , ఉద్యాన అధికారి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ న్యాయవాది జటంగి కుటుంబాన్ని పరామర్శించిన యాదవ సంఘం నాయకులు

**-50 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు**



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

చివ్వెంల మండలం వట్టి ఖమ్మం పహాడ్ మాజీ సర్పంచ్ ప్రముఖ న్యాయవాది జటంగి వెంకటేశ్వర్లు స్వర్గస్తులైనందున వారి కుటుంబాన్ని పరామర్శించడానికి శ్రీకృష్ణ ట్రస్ట్ చైర్మన్ ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఎల్లవేళలా తోడుగా ఉంటామని వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని తెలియజేస్తూ వారికి కుటుంబానికి ఆర్థిక సాయంగా 50 వేల రూపాయలు అందించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో గొల్లగట్టు చైర్మన్ పోలేబోయిన నరసయ్య యాదవ్ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులు యాదవ్ మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన శ్రీనివాస్ యాదవ్ మాజీ సర్పంచ్ గొట్టేటి సైదులు యాదవ్ బడుగుల శ్రీనివాస్ యాదవ్ తూము వెంకన్న వారి కుటుంబ సభ్యులు జట్టంగి శ్రీనాథ్ యాదవ్ వీరబోయన ఉపేందర్ వీరబోయిన సైదులు పేర్ల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

అక్షర విజేత



# ముఖ్యమంత్రి పర్యటన వనపర్తి కి ఒరిగింది ఏమీ లేదు..!

**-నిర్మాణంలో ఉన్న వాటికి శంకుస్థాపన చేయడం విడ్డూరం..**

**-అబద్ధాల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.**

**-మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి.**

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

తెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, జైపాల్ ఈ సందర్భంగా మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.పచ్చబడ్డ పాలమూరుకు చిరునామా కేసీఆర్ దీని పండిన పంటలు, పండించిన రైతులే సాక్ష్యం రూ.వెయ్యి లేదా రూ.1200 కోట్ల నిధులు ఇచ్చి నాలుగైదు నెలలు పనిచేస్తే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తయి రైతాంగానికి సాగునీరు అందుతుంది పాలమూరు రంగారెడ్డి పనులు ఆపి ప్రభుత్వం చోద్యం చూస్తున్నది .. పాలమూరును పూర్తి చేసి నిబద్ధత, చిత్తశుద్ధిని చాటుకోవాలి అబద్దాలు చెప్పడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారింది ప్రభుత్వ సభకు, పార్టీ సభకు తేడా తెలియని వారు మన పాలకులు కావడం దౌర్భాగ్యం అని అన్నారు

కేసీఆర్ ని తిట్టాలి అనుకుంటే పార్టీ సభ పెట్టుకో .. ఎలాగూ తిట్టడానికే కదా సభలు పెట్టారని చెప్పిందేంటి, చేయాల్సిందేమిటో వదిలేసి వెళ్లిన చోటల్లా అబద్దాలు చెప్పడమే సీఎం రేవంత్ దినచర్యగా మారింది గత ప్రభుత్వం మీద, కేసీఆర్ గారి మీద అభాండాలు వేయకపోతే రేవంత్ దినం గడవడం లేదు అధికారంలోకి వచ్చి 15 నెలలు దాటింది. అయినా కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయడం మీద, పాలన మీద దృష్టి పెట్టడం లేదు ఇందిరాగాంధీ హయాంలో దేశంలో ప్రతి విషయానికి విదేశీహస్తం అని ఆరోపణలు చేసేవారు .. తర్వాత అది హస్యాస్పదంగా మారి పత్రికల్లో కార్టూన్లు వచ్చే పరిస్థితి ఏర్పడింది దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది అంతిమంగా మహాత్మాగాంధీ నాయకత్వం వహించిన తర్వాతనే .. అందుకే ఆయన జాతిపిత అయ్యాడు .. స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మాగాంధీ ఆరేళ్లు జైలు జీవితం గడిపితే .. జవహర్ లాల్ నెహ్రూ తొమ్మిదిన్నరేళ్లు జైలు జీవితం గడిపారు నెహ్రూ ప్రధాని అయిన తర్వాత ఆయన హయాంలో దేశంలోని అనేక అంశాలలో వారి పాత్ర విస్మరించలేనిది దేశంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్న వారు గాంధీ మహాత్ముడు, జవహర్ లాల్ నెహ్రూను ఎంతో చిన్నగా చేసి చూయిస్తున్నారు ... స్వాతంత్ర్య ఉద్యమంలో వారి పాత్ర లేదు కాబట్టి తమను తాము పెద్దగా చేసుకోవడానికి గాంధీ, నెహ్రూలను చిన్నగ చేసి చూయిస్తున్నారు తెలంగాణ ఉద్యమంలో పాత్ర లేనివారు, వ్యతిరేక పార్టీలను మోసిన వారు కేసీఆర్ ని చిన్నగ చేసి చూపే ప్రయత్నం చేస్తున్నారు తెలంగాణ వచ్చింది కేసీఆర్ వల్లనే అని ఏపీ ప్రజలే చెబుతారు ప్రతి దానికి కేసీఆర్ ని నిందిస్తే సమయం వచ్చినప్పుడు వడ్డీతో సహా చెల్లిస్తాం వనపర్తి పర్యటనలో జిల్లాకు కొత్తగా ఒరిగింది ఏమీ లేదు .. వెయ్యి కోట్ల అభివృద్ధి పనులు అని డబ్బా కొట్టుకుంటున్నారు కేసీఆర్ హయాంలో కొత్త జిల్లాలు ఏర్పడ్డాయి .. అక్కడ జరిగిన అభివృద్ధి పనులకే తిరిగి శంకుస్థాపన చేయడం సిగ్గు చేటు గత ముఖ్యమంత్రి కేసీఆర్ వనపర్తికి మెడికల్ కళాశాల మంజూరు చేశారు .. మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రికి శంకుస్థాపన చేశారు .. అవి ఇప్పుడు నిర్మాణంలో వివిధ దశలలో ఉన్నాయి .. వాటికి తిరిగి శంకుస్థాపన చేయడం విడ్డూరం వెనకటికి ఎన్ని లెంకల వ్యవసాయం అంటే 101 అన్నాడట .. ఏది అని అడిగితే మా దొరది 100 నాది ఒకటి అన్నాడట రూ.550 కోట్లతో మెడికల్ కళాశాల మంజూరు చేసింది గత ప్రభుత్వం .. కొత్తగా రహదారులు, ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శ్రీకారం చుట్టడాన్ని స్వాగతిస్తున్నాం రూ.21 కోట్లతో ఐటీ టవర్ కు కేటీఆర్ శంకుస్థాపన చేస్తే దాని శిలాఫలకం పగలగొట్టి తిరిగి సీఎంతో శంకుస్థాపన చేయడం సమంజసమా ? అసలు ప్రభుత్వ అధికారులు ఏం చేస్తున్నారు ? నిఘా విభాగం అధికారులు ఏం చేస్తున్నారు ? సీఎంఓ అధికారులు ఏం పనిచేస్తున్నారు ? గత ప్రభుత్వంలో మొదలుపెట్టిన వనపర్తి బైపాస్ రోడ్డు, పెబ్బేరు రోడ్డు పనులను నిలిపివేశారు రూ,120 కోట్ల ఎస్ డీ ఎఫ్ పనులను నిలిపివేశారు .. దానికి చెందిన అన్ని సాక్ష్యాలు ఉన్నాయి వనపర్తికి తలమానికం అయిన రాజప్రసాదాన్ని రాజు రాజా రామేశ్వర్ రావు ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలకు ఇచ్చి అప్పటి ప్రధాని నెహ్రూ ద్వారా ప్రారంభింపచేశారు .. ఆ తర్వాత అది ప్రభుత్వ కళాశాలగా మారింది ఉమ్మడి రాష్ట్రంలో వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ఎంతో ప్రాచుర్యం పొందింది .. అక్కడ చదివిన వారు ప్రపంచ దేశాలలో ఉన్నారు శిథిలావస్థకు చేరిన కళాశాల, కళాశాల వసతిగృహాల నిర్మాణం కోసం కేటీఆర్ తో రూ.22 కోట్లతో శంకుస్థాపన చేశాం వనపర్తికి జేఎన్ టీయూ ఇంజనీరింగ్ కళాశాల వచ్చి మూడేళ్లు అవుతుంది .. మొదటి దశలో ఏడు కోట్ల పనులు చేపట్టాం .. రెండో దశ పనులను ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రద్దు చేసింది దేశంలోనే తొలిసారి బీసీ వ్యవసాయ డిగ్రీ కళాశాలలు కేసీఆర్ గారిని ఒప్పించి కరీంనగర్, వనపర్తిలో ఏర్పాటు చేశాం .. వ్యవసాయ విశ్వవిద్యాలయ చట్టాలను సవరించి వీటిని ఏర్పాటు చేశాం అది ఇప్పటికీ అద్దె భవనంలోనే కొనసాగుతుంది .. అధికారంలోకి వచ్చి 15 నెలలు అయినా దానికి కనీసం భవనం నిర్మించే ప్రయత్నం చేయడం లేదు వనపర్తిలో జరిగిన మార్పులు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాతనే అన్న విషయం రేవంత్ రెడ్డికి తెలియదా ? అప్పుడు రేవంత్ తిరిగిన రహదారులు ఎలా ఉన్నాయి ? ఇప్పుడు ఎలా ఉన్నాయి ? వనపర్తిలో నిర్మించిన 3200 డబల్ బెడ్రూం ఇండ్లు నిర్మించింది కనిపించలేదా ? కలెక్టరేట్ భవనం, ఎస్పీ కార్యాలయం, వనపర్తి రహదారుల విస్తరణ, ఇంజనీరింగ్, మెడికల్ కళాశాల నిర్మాణాలు కనిపించ లేదా ?రాష్ట్రానికి ముఖ్యమంత్రి లాగా కాకుండా రాజకీయ పార్టీలో రెబల్ కార్యకర్తలా రేవంత్ వ్యవహరిస్తున్నాడు 2014 తెలంగాణ ఏర్పాటుకు ముందు పాలమూరులో అంతకుముందు జూరాల ప్రాజెక్టు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలోని ఎల్లూరు కింద 12 వేల ఎకరాలకు మినహా పాలమూరులోని ఏ ప్రాజెక్టు నుండి సాగునీళ్లు ఇవ్వలేదు ఆ తర్వాత జొన్నలబొగుడ, గుడిపల్లి పంప్ హౌస్ లు పూర్తి చేసి సాగునీళ్లు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వంలోనే కాంగ్రెస్ వల్ల దేశానికి, రాష్ట్రానికి నష్టం జరిగింది అని చెప్పి బీఆర్ఎస్ లో చేరి మంత్రి అయిన




జూపల్లి క్రిష్ణారావు, తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత కేసీఆర్ హయాంలో అసలు ఏ పని జరగలేదు అని అంటున్నాడు తెలంగాణ ఉద్యమంలో 14 ఏండ్లు, ఆ తర్వాత తొమ్మిదిన్నరేళ్లు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా, ఐదేళ్లు మంత్రిగా పాలమూరు అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా పనిచేశాం అలాంటి మమ్మల్ని రాజకీయాలు కలుషితం చేశాం అని చెప్పడం ఆశ్చర్యకరం తనకు చిన్నారెడ్డి ఆదర్శం అని రేవంత్ రెడ్డి చెప్పుకున్నాడు ..మరి చిన్నారెడ్డికి ఏఐసీసీ ఇచ్చిన టికెట్ అమ్ముకున్నారని చిన్నారెడ్డే చెప్పారు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి ఎన్నేళ్లయింది ? డీసీసీ కార్యాలయాన్ని జూపల్లి క్రిష్ణారావు తగులబెట్టింది వాస్తవం కాదా ? వనపర్తి సభలో రూ.500 సిలిండర్ వస్తుందా ? అని రేవంత్ అడిగితే రావడం లేదని సభలోనే మహిళలు చేతులు ఎత్తి చెప్పారు ఒక్క వనపర్తి నియోజకవర్గంలోనే 15,185 మంది రైతులకు రుణమాఫీ కావాల్సి ఉంది కొన్నాళ్లక్రితం జిల్లాల ఏర్పాటుకు హేతుబద్దత లేదు అని, ఒక్క నియోజకవర్గంతో జిల్లాను ఏర్పాటు చేస్తారా ? అని వనపర్తి జిల్లాను ఉద్దేశించి రేవంత్ రెడ్డి ఎగతాళిగా మాట్లాడాడు .. నిన్న వనపర్తి వెళ్లిన రేవంత్ రెడ్డి పశ్చాత్తాపం ప్రకటించాలి కేసీఆర్ ను ఒప్పించి రూ.50 కోట్ల రామన్నగట్టు రిజర్వాయర్ ను సాధించుకున్నాం .. దానికి శంకుస్థాపన కూడా జరిగింది .. ఇప్పుడు ఈ ప్రభుత్వం దానికి మళ్లీ జీఓ విడుదల చేసింది డాక్టర్ బాలకిష్టయ్య వనపర్తికి విశేష సేవలు అందించారు .. మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి అక్కడి క్రీడా ప్రాంగణానికి ఆయన పేరు పెట్టడం జరిగింది .. ఆయన ఆసుపత్రి సమీపంలో ఆయన విగ్రహం ఏర్పాటు చేయించారు ... తెలంగాణ వచ్చిన తర్వాత జిల్లా ఆసుపత్రిలో డాక్టర్ బాలకిష్టయ్య కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది అని అభివృద్ధి పునాదులు వేసింది మేమే .. పనులు చేసింది మేమే .. మీరు కొత్తగా పేరు తెచ్చుకోవాలి అనుకుంటే పనులు చేసి చూయించండి కాంగ్రెస్ పార్టీ కక్ష్యపూరిత రాజకీయాలు చేస్తుంది

తెలంగాణ అభివృద్ధి ఆకాంక్షతో పనిచేశాం .అదే ఆలోచనతో పనిచేస్తాం

# మొదటి పూర్తి నిడివి ఉత్తమ టాకీ చిత్రం

కొన్ని సినిమాలు కథ, లేదా అందులోని నటీనటుల నటన వల్ల కాక అవి వచ్చిన కాల మాన పరిస్థితులు, ప్రభావితం చేసిన ఆ తరువాతి సిని వాతావరణం కారణంగా ఈ రోజుకీ క్లాసిక్ చిత్రాలుగా నిలిచి ఉంటాయి. అలాంటి ఓ క్లాసిక్ 1929లో వచ్చిన "ది బ్రాడ్వే మెలడీ". అప్పటిదాకా సినిమా అంటే హాలివుడ్ లో మూకీలే. మూకీలు టాకీలుగా మారడం ఈ సినిమాతోనే మొదలయింది. పైగా సినీ ప్రపంచంలో ఎన్నో కొత్త పరిణామాలకు బీజం వేసిన సినిమా ఇది. అలా ఉత్తమ చిత్రంగా ఆస్కార్ పొందిన మొదటి సౌండ్ సినిమాగా 'ది బ్రాడ్వే మెలడి' శాశ్వతంగా చరిత్రలో నిలిచిపోయింది.హారియట్, క్వీనీ మహెూనీ లు అక్కా చెల్లెళ్లు. బ్రాడ్వేలో డాన్సర్లుగా ఎదగడానికి వీళ్లు న్యూయార్క్ నగరం వస్తారు. హారియట్ ని అందరూ హాంక్ అని ముద్దుగా పిలుస్తారు. ఈమె క్వీనీ కన్నా పెద్దది. తల్లిదండ్రులు లేకపోవడంతో హాంక్, క్వీనీ బాధ్యతను తీసుకుంటుంది. క్వీనీ ఆమె చేతుల్లోనే పెరుగుతుంది. హాంక్ నిర్ణయాలకు క్వీనీ ఎప్పుడూ ఎదురు చెప్పదు. హాంక్ ఎడ్డి అనే మరో డాన్సర్ని ప్రేమిస్తుంది. వారి వివాహం కూడా నిశ్చయమవుతుంది. అందుకే పని వెతుక్కుంటూ ఆ ఇద్దరు అక్క చెల్లెళ్లు ఎడ్డి ఇంటికే వస్తారు. బ్రాడ్వేలో డాన్సర్లుగా తాము తప్పకుండా ఎదుగుతాం అని హాంక్ నమ్ముతుంది. ఆమెలో ప్రతిభ, పట్టుదల సమపాళ్లలో ఉంటాయి. క్వీనీ చాలా అందంగా ఉంటుంది. అక్క చెబుతే నాట్యం చేస్తుంది తప్ప అందులో ఆమెకి ఏమీ శ్రద్ధ ఉండదు. ఎడ్డి చాలా కాలం తరువాత క్వీనీని చూస్తాడు. ఆమె అందానికి ఆశ్చర్యపోతాడు. మొదటి చూపులోనే ఆమెకు ఆకర్షితుడవుతాడు.ఎడ్డి వీరిద్దరినీ తన డాన్స్ ట్రూప్ మేనేజర్కు పరిచయం చేస్తాడు. అయితే వాళ్లు తమ డాన్స్ను మేనెజర్కు చూపించాలని ప్రయత్నిస్తుంటే అక్కడ ఉన్న కొందరు ఆడపిల్లలు వాళ్ళు తమకు పోటీ అని భావిస్తారు. అందులో ఫ్లో అనే అమ్మాయి పియానో పాడు చేసి వాళ్ల ప్రదర్శన సరిగ్గా కానివ్వదు. హాంక్ కు ఇది కోపం తెప్పిస్తుంది. ఫ్లో తో ఆమె గొడవ పెట్టుకుంటుంది. కంపెనీ యజమాని జాన్ఫీల్డ్ దీనితో చిరాకు పడతాడు. క్వీనీ అందం అతన్ని ఆకర్షిస్తుంది ఆమెకు మాత్రం పని ఇవ్వగలనని అంటాడు. క్వీనీ తన అక్కకు కూడా ఉద్యోగం ఇవ్వమని, ఒక జీతంతోనే ఇద్దరమూ పని చేస్తామని అడుగుతుంది. తన అక్కకు తను ఇలా అడిగినట్లు చెప్పవద్దంటుంది. ఇది ఎడ్డి వింటాడు. హాంక్ పట్ల క్వీనీ కున్న ప్రేమ అతన్ని ఆకట్టుకుంటుంది. క్వీని పై అతని ప్రేమ రెట్టింపవుతుంది. రిహార్సల్లో ఈ అక్కాచెల్లెళ్ల నృత్యం జాన్ఫీల్డ్కి నచ్చదు. దాన్ని ప్రదర్శన నుండి తొలగిస్తాడు. అయితే ఒక అమ్మాయి డాన్స్ చేస్తూ గాయపడుతుంది. ఆ పాత్ర క్వీనీకి వస్తుంది. అందులో క్వీనీ అందంగా నిలుచుని ఉండడం మాత్రమే చేయవలసింది. అయితే మేకప్ వేసుకుని నిలుచుని ఉన్న క్వీనీ అందరిలో మెరిసిపోతూ కనిపిస్తుంది. ఆమెను అక్కడి యజమానులలో ఒకరైన జాక్ వార్నర్ మోహిస్తాడు. ఇతనికి ప్లే బారు అన్న పేరుంటుంది. ఎడ్డి క్వీనీ గురించి భయపడతాడు. కేవలం అందంతో ముందుకు పోవాలనుకునే డాన్సర్ల మనుగడ కష్టం అని అతనికి తెలుసు.క్వీనీ జాక్తో సమయం గడుపుతూ ఉంటుంది. ఇది హాంక్కు, ఎడ్డికి కూడా ఇష్టం ఉండదు. జాక్ ఎవరినీ వివాహం చేసుకోడని, ఆడపిల్లలను ఉపయోగించుకోవడం అతని అలవాటని వాళ్లకి తెలుసు. కాని క్వీనీ వారి మాట వినదు. మొదటిసారి అక్కను ఎదిరిస్తుంది. అయితే ఆమె ఎడ్డి ప్రేమలో పడిందని, తన అక్క భవిష్యత్తు కోసం ఎడ్డిని మర్చిపోవాలని జాక్తో తిరుగుతుందని అర్థం అవుతుంది. ఎడ్డి ఆమెకు తన మనసు తెలియపరుస్తాడు. కాని అది జరగదని, తన అక్క అతన్ని ప్రేమిస్తుందని చెప్పి క్వీనీ మరోసారి జాక్తో కలిసి బైటికి వెళుతుంది.హాంక్ ఆమెను ఆపాలనుకుంటుంది. ఆ సమయంలో ఎడ్డి, క్వీనీల మధ్య జరిగే ఘర్షణను గమనించిన హాంక్కు వాళ్లిద్దరూ ప్రేమలో ఉన్నారని, తన చెల్లెలు తన కోసమే ఎడ్డిని తిరస్కరించి జాక్తో తిరుగుతూ ప్రమాదాన్ని కొని తెచ్చుకుంటుందని అర్థం అవుతుంది. ఆమె చాలా బాధపడుతుంది. ఎడ్డిని ఆమె నిజంగా ప్రేమిస్తుంది. తన కాబోయే భర్తగా నిర్ణయించుకుంటుంది. కాని ఎడ్డి కూడా క్వీనీని ప్రేమిస్తున్నాడని తెలిసిన తరువాత ఆమె ఎడ్డిని క్వీనీ దగ్గరకు వెళ్లమని, ప్రేమను సాధించుకొమ్మని చెబుతుంది. ఎడ్డిని తాను ఎప్పుడూ ప్రేమించలేదని, బ్రాడ్వేలో డాన్సర్గా అతను తనకు ఉపయోగపడతాడని మాత్రమే అతనితో కలిసి తిరుగుతున్నానని చెబుతుంది. ఎడ్డి ఇది నమ్ముతాడు. అతనిలో అప్పటి దాకా ఉన్న అపరాధ భావన మాయమౌతుంది. క్వీనీ కోసం జాక్ ఇంటికి వెళతాడు.అక్కడ జాక్ ఇంట్లో పార్టీలో క్వీనీ అన్యమస్కంగా గడుపుతూ ఉంటుంది. ఆమెను శారీరకంగా పొందాలనుకుంటాడు జాక్. క్వీనీ అతన్ని తిరస్కరిస్తుంది. ఇది అతనికి కోపం తెప్పిస్తుంది. అప్పుడే ఆమె కోసం ఎడ్డి అక్కడకు వస్తాడు. ఆమెను రక్షించబోయి దెబ్బలు తింటాడు. జాక్ని తిడుతూ ఎడ్డితో క్వీనీ బైటకు నడుస్తుంది.ఎడ్డి క్వీనీ కోసం వెళ్లిపోయాక హాంక్ ఏడుస్తుంది. చెల్లెలి కోసం ఆనందపడుతూనే, తన ప్రేమ త్యాగం చేయాల్సి వచ్చినందుకు దుఖం ఆమెను చుట్టేస్తుంది. ఇక్కడ హాంక్ పాత్రలో బెస్సీ లవ్ మంచి నటన ప్రదర్శించారు. ఎడ్డి, క్వీనీల జీవితం నుంచి తాను తప్పుకోవాలని ఆమె నిర్ణయించుకుంటుంది. తన అంకుల్ అయిన జెడ్ అంతకు ముందు చూపించిన ఉద్యోగాన్ని ఒప్పుకుంటుంది.క్వీనీ, ఎడ్డి హనీమూన్ పూర్తి చేసుకుని హాంక్ ఇంటికి వస్తారు. చెల్లెలుని ప్రేమతో ఆహ్వానించినా హాంక్ ఎడ్డితో పూర్వంలా ఉండలేకపోతుంది. క్వీని తాను గృహిణిగా ఆనందంగా ఉన్నానని, ఇక డాన్స్ చేయనని చెప్తుంది. హాంక్ను ఆమె ప్రోగ్రాములు అయిపోయాక తమ దగ్గరకు వచ్చి ఉండమని అడుగుంది హాంక్ దీనికి సమాధానం చెప్పదు. తన కొత్త ఉద్యోగంలోకి తోటి డాన్సర్తో కలిసి హాంక్ వెళ్లిపోతుంది. ఇప్పుడు ఆమె పార్టనర్ ఒకప్పుడు తనతో గొడవ పడిన ఫ్లో. ఆ షో కోసం ట్రైన్ ఎక్కుతూ ఆరు నెలలో మళ్ళీ తామిద్దరూ బ్రాడ్వే తిరిగి వస్తామని హాంక్ ఫ్లో తో అంటుంది. తన అక్క కోరిన జీవితాన్ని తాను ఆమెకు ఇవ్వలేకపోయానని క్వీనీ బాధ పడుతుంది. ఎడ్డి ఆమెను ఓదారుస్తుండగా సినిమా ముగుస్తుంది.ఈ సినిమాను మూకీగానూ రిలీజ్ చెసారట. అప్పట్లో అన్ని థియేటర్లలో సౌండ్ సినిమాను ప్రదర్శించే సదుపాయాలు లేకపోవడంతో ఇది మూకీగానూ, టాకీగానూ ఒకేసారి రిలీజ్ అయింది. ఈ సినిమాను నిర్మించింది ఎమ్.జీ.ఎమ్. సంస్థ. ఇది వారికి మొదటి టాకీ సినిమా. మొదటి టాకీ మ్యూజికల్ కూడా. ఈ సినిమాకు 1935, 40 లలో రెండు సీక్వెల్స్ వచ్చాయి. అలా సీక్వెల్స్ వచ్చిన మొదటి మ్యూజికల్ కూడా 'ది బ్రాడ్వే మెలడీ' నే. ఆ సీక్వెల్స్ పేర్లు కూడా ఇదే అవడం గమనార్హం.1950వ దశకంలో వచ్చిన మొదటి సినిమాస్కోప్ చలనచిత్రాలు వైడ్ స్క్రీన్ టెక్నాలజీ అద్భుతాలను ఉపయోగించుకోవడానికి పొడిగించిన ప్రారంభ సన్నివేశాలను ప్రదర్శించినట్లే, ఈ చిత్రంలో మొదటి సన్నివేశం కార్యాలయంలో ధ్వనుల అస్తవ్యస్తమైన నమూనాలతో ప్రారంభమవుతుంది. ఒక రేంజ్ నుండి అలాగే దూరం నుండి వినిపించే ధ్వనులకు ప్రేక్షకుల చెవులను సిద్ధం చేస్తుంది ఈ సీన్. అప్పటిదాకా మూకీలకే అలవాటుపడిన ప్రేక్షకులకు ఇది మర్చిపోలేని ప్రథమ అనుభవం.సినిమాలో హాంక్ క్వీనీలు ఒక సీన్లో లక్స్ సబ్బును వాడుతూ కనిపిస్తారు. ఇది అడ్వర్టైజ్మెంట్ కోసం కంపెనీతో కలిసి సినిమా యూనిట్ చిత్రించిన సీన్. ఇలా అడ్వర్టైజ్మెంట్ కోసం కంపెనీతో టై అప్ అయి సినిమాలో సీన్ చిత్రీకరించడం కూడా అప్పట్లో ప్రజలకు ఓ కొత్త అనుభవం.ప్రారంభం నాటి సౌండ్ ఫిల్మ్లలో స్టాటిక్ కెమెరా షాట్లు ఉండేవి. కెమెరా మోటారు సౌండ్ ట్రాక్ పై కనిపించకుండా ఉండటానికి సౌండ్ప్రూఫ్ బాక్స్లో కెమెరాను ఉంచాల్సి వచ్చేది. దర్శకుడు హ్యారీ బ్యూమాంట్, అతని సినిమాటోగ్రాఫర్ జాన్ ఆర్నాల్డ్ మొబైల్ గానూ కాంపాక్ట్ గానూ ఈ బాక్స్లను రూపొందించాలని అనుకున్నారు. అలా క్వీనీ, జాక్ లను డాన్స్ ఫ్లోర్ పై చిత్రీకరించారు.మరే విభాగంలోనూ గెలవకుండా ఉత్తమ చిత్రాన్ని అందుకున్న మొదటి సినిమా కూడా ఇదే. తరువాత గ్రాండ్ హెూటల్ (1932), మ్యూటినీ ఆన్ ది బౌంటీ (1935) చిత్రాలు ఈ వరుసలో చేరాయి. అంతకు ముందు వచ్చిన మ్యూజికల్స్ చాలా వరకు స్టేజీ కోసం రాసి అక్కడ ప్రదర్శించి, ప్రేక్షకుల మన్ననలు పొందిన తరువాత తెర మీదకెక్కేవి. కాని కేవలం స్క్రీన్ కోసమే రాయబడిన మొదటి మ్యూజికల్ కూడా ఇదే మరో రికార్డు. తన సౌండ్ ట్రాక్లో ప్రీ-రికార్డ్ చేసిన సంగీతాన్ని ఉపయోగించిన మొదటి నిర్మాణం




ఇది. అలాగే స్థలం పేరుతో సినిమా టైటిల్ ఉన్న మొదటి ఉత్తమ ఆస్కార్ చిత్రం కూడా ఇదే. ఆ సంవత్సరం 'ఇన్ ఓల్డ్ ఆరిజోనా (1928), ది హాలివుడ్ రెవ్యూ' (1929) లు కూడా స్థలం పేరున్న టైటిళ్లతో తెరకెక్కాయి. కాని 'ది బ్రాడ్వే మెలడీ' ఉత్తమ చిత్రంగా ఎన్నికయి ఎన్నో సినిమాలకు మైలురాయి గా నిలిచింది.ఈ సినిమాలో రెండు డాన్స్ సీక్వెన్స్లు కలర్ లో చిత్రీకరించారు. అప్పటిదాకా కలర్లో ఏ సినిమా లేదు. ఆ కలర్ సన్నివేశాలు ఇప్పుడు కూడా లభ్యం అవుతున్నాయి. సినీ చరిత్రలోనే మొదటి కలర్ రీల్ను ఇప్పుడు చూడడం సినీ ప్రేమికులకు మర్చిపోలేని అనుభవం. మొదటిసారి సౌండ్తో సినిమా నిర్మిస్తున్నప్పుడు ఆ పద్ధతి తెలియక సినీ యూనిట్ చాలా కష్టపడ్డారు. ఎన్నోసార్లు సీన్లను రీ షూట్ చేసి ప్రప్రథమంగా సౌండ్ సినిమా తీయడం నేర్చుకున్నారు. భవిష్యత్ తరాలకు నేర్పించారు.'ది బ్రాడ్వే మెలోడీ' ని నార్మన్ హ్యూస్టన్, జేమ్స్ గ్లీసన్ ఎడ్మండ్ గౌల్డింగ్ రాసిన ఒక కథ ఆధారంగా చిత్రించారు. దీనికి హ్యారీ బ్యూమాంట్ దర్శకత్వం వహించారు. ఒరిజినల్ సంగీతాన్ని ఆర్థర్ ఫ్రీడ్, నాసియో హెర్బ్ బ్రౌన్ రచించారు. బెస్సీ లవ్ హాంక్ పాత్రకు ఉత్తమ నటిగా అకాడమీ అవార్డుకు నామినేట్ అయింది. సైలెంట్ సినిమాలలో ఈమెకు మంచి పేరు ఉంది. క్వీనీ పాత్రలో నటించిన నటి అనితా పేజ్. ఈమెకు డాన్స్ రాదు. ఈ సినిమాలో తన పాత్రను ఎంతో కష్టపడి డాన్ నేర్చుకుని చేసారు. అయితే ఇప్పుడు చూస్తున్నప్పుడు కూడా ఆమె డాన్స్ సీన్లలో ఇబ్బంది పడడం కనిపిస్తూ ఉంటుంది. ఎడ్డి పాత్ర పోషించిన నటుడి పేరు చార్ల్స్ కింగ్.ఇప్పటి హాలీవుడ్ ప్రేక్షకులకు ఈ సినిమాలో మెలోడ్రామ అధికంగా కనిపిస్తుంది. కాని భారతీయులకు ఈ తరహా సినిమాలు మామూలే. 1959 లో తమిళంలో వచ్చిన 'కళాణ పరిసు', 1961 లో హిందీ లో వచ్చిన 'నజరానా', 1960 లో తెలుగులో 'పెళ్లి కానుక', 1982 లో తెలుగులో వచ్చిన 'దేవత' 1984 లో హిందీ లో 'తొహ్ఫా' ఇవన్నీ ఇదే కథలో ఇంకాస్త మెలోడ్రామా చొప్పించి తీసిన సినిమాలే.

పి.జ్యోతి